


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 93 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శుక్రవారం 13 డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## మావోయిస్టులకు మరోసారి భారీ ఎదురుదెబ్బ



**ఛత్తీస్‌గఢ్ :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్ జిల్లాలో గురువారం జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. అబూజ్మడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరితస్తున్నట్లు సమాచారం అందడంతో పెద్ద మొత్తంలో పోలీసు బలగాలు కూంబింగ్ చేపట్టాయి. బస్తర్ రేంజ్‌లో ఉన్న నాలుగు జిల్లాల(నారాయణపూర్, దంతెవాడ, జగదల్పూర్, కొండగావ్) బలగాలు మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో మిగతా 2లో..

## ఆస్పత్రిలో ఘోర అగ్ని ప్రమాదం




### చిన్నారి సహా ఏడుగురు సజీవ దహనం

**చెన్నై:** తమిళనాడు రాష్ట్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో గురువారం రాత్రి ఘోర అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఓ చిన్నారితోపాటు ముగ్గురు మహిళలు ఉన్నారు. డిండిగల్-తిరుచ్చి హైవేలోని ప్రైవేటు ఆస్పత్రిలో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. మరికొందరు పేషెంట్లు, సిబ్బంది మంటల్లో చిక్కకున్నారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఫైరింజిన్లు ఘటనా మిగతా 2లో..

## అమరావతికి మరో బిగ్ న్యూస్

### 8 వేల కోట్లకు ఓకే చెప్పిన అంతర్జాతీయ బ్యాంక్..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీ రాజధాని అమరావతికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్నీ శుభవార్తలే అందుతున్నాయి. ఇప్పటికే చంద్రబాబు ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణానికి గతంలో నిలిపేసిన టెండర్లు మళ్లీ పిలిచి పనుల నిర్మాణం ప్రారంభిస్తోంది. ఇందుకోసం అవసరమైన వేల కోట్ల నిధుల కోసం అంతర్జాతీయ బ్యాంకుల మిగతా 2లో..

## జమిలి ఎన్నికలకు కేబినెట్ ఆమోదం



- 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'లో ముందడుగు
- న్యాయశాఖ రూపొందించిన బిల్లుకు కేంద్ర మంత్రిమండలి ఆమోదం
- పార్లమెంట్ ముందుకు జమిలి బిల్లు
- జేపీసీకి సిఫార్సు చేసే ఛాన్స్
- బిల్లు పాస్ కావాలంటే రాజ్యాంగ సవరణలు అవసరం
- ఉభయ సభల్లో గట్టెక్కాలంటే బీజేపీ కష్టపడాల్సిందే!

దేశం మొత్తం ఒకేసారి ఎన్నికల నిర్వహణకు సంబంధించిన.. 'జమిలి బిల్లు'కు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. దీంతో.. సమగ్ర బిల్లు పార్లమెంట్ ముందుకు చర్చకు రానుంది. దేశంలో వేరువేరుగా ఎన్నికల నిర్వహణ.. దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందంటూ కేంద్రంలోని బీజేపీ మొదటి నుంచి వాదిస్తోంది. ఈ మేరకు గురువారం మోదీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో ఆమోద ముద్ర పడింది. కాగా, రాబోయే సాధారణ ఎన్నికలు.. జమిలిగానే జరపాలని ప్రధాని నరేంద్ర మోదీ కృత నిశ్చయంతో ఉన్నారు. అందుకోసం వ్యూహాత్మంగా అడుగులు వేస్తున్నారు.

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**
పార్లమెంటులో రాజ్యాంగ సవరణలకు కూటమికి అవసరమైన సంఖ్యా బలం లేదు. అయినా ఈ బిల్లు ఆమోదించుకు నేందుకు ముందుకెళ్లాలని మోదీ భావిస్తున్నారు. ముందుగా పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెడతారు. గతంలోనే కోవింద్ కమిటి సిపార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ 18,626 పేజీల ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. 2023, సెప్టెంబర్ 2 ఈ నివేదిక రూపకల్పనకు శ్రీకారం చుట్టారు. పలువురు నిపుణుల సారధ్యంలో 191 రోజుల కసరత్తు అనంతరం ఈ నివేదికను మిగతా 2లో..

## పవన్ దెబ్బకు గూగుల్ షేక్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
2024వ సంవత్సరం ముగింపు దశకు చేరుకుంది. ఇంకా కొన్ని రోజుల్లో 2025 మొదలుకాబోతుంది. ఈ సమయంలో 2024లో చాలానే మార్పులు, చేర్పులు చోటు చేసుకున్నాయి. పార్లమెంట్ ఎన్నికల నుంచి ఒలింపిక్స్ వరకు, ఐపీఎల్ నుంచి వరల్డ్ కప్ వరకు ఇలా అనేక రకాల సంఘటనలు ఈ 2024లో చోటు చేసుకున్నాయి. అలాగే ఎంతో మంది ఈ సంవత్సరం సోషల్ మీడియాలో వైరల్‌గా మారారు. ఎంతోమంది గూగుల్‌లో సెర్చ్ చేయబడ్డారు. ఇలా 2024లో అత్యధికంగా సెర్చ్ చేయబడ్డ వ్యక్తుల జాబితాను గూగుల్ విడుదల చేసింది. ఈ జాబితాలో మిగతా 2లో..

## ఏపీలో ఇక అనాథలకు పెన్షన్



### చంద్రబాబు కీలక నిర్ణయం..!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో పెన్షన్ల పంపిణీ, లబ్దిదారులపై ఇవాళ అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు ఇస్తున్నారు. ఉదయం జరిగిన సెషన్ లో పెన్షన్ల లబ్దిదారుల్లో అనర్హుల ఏరివేత, ఇతర మార్పులు సూచించిన చంద్రబాబు, అనంతరం తల్లితండ్రులు లేని చిన్నారులకు సైతం పెన్షన్లు ఇవ్వాలని కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటివరకూ రాష్ట్రంలో వీరికి పెన్షన్లు లభించడం లేదు. తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛను ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఇవాళ కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టర్‌ల సమావేశంలో ఈమేరకు ఆయన సూచించారు. ఇక రాష్ట్రంలో 3 నెలల్లో అనార్హులను మిగతా 2లో..

## రైతుకు సంకెళ్లా?

### సీఎం రేవంత్ సీరియస్ వార్నింగ్



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
రైతుకు సంకెళ్లు వేసిన ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. లగచర్ల దాడి కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న రైతు హీర్యానాయక్‌కు సంగారెడ్డి జైలులో వైద్య పరీక్షల సమయంలో ఛాతినొప్పి వచ్చింది. దీంతో జైలు నుంచి ఆస్పత్రికి తరలించారు. అయితే, ఈ సందర్భంగా రైతు చేతులకు పోలీసులు బేడీలు వేయడం మిగతా 2లో..

## జగన్‌కు ప్రభుత్వం భారీ షాక్

### సరస్వతి భూములు వెనక్కు..!!



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసు కుంది. మాజీ సీఎం జగన్ కు చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్‌లోని అసైన్డ్ భూములను వెనక్కు తీసుకు మిగతా 2లో..

## అవంతి, గ్రంథి వైసీపీకి గుడ్ బై



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో వైసీపీ అధికారంలో ఉండగా మంత్రి పదవి అనుభవించిన భీమిలి మాజీ ఎమ్మెల్యే మిగతా 2లో..

## పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ దత్తాత్రేయ దర్శనంతో సకల సౌఖ్యాలు సిద్ధిస్తాయి



3

## వైసీపీ నిర్లక్ష్యం మెడికల్ కాలేజీకి శాపం



3

# ఎడిటర్ వాయిస్

## భూ పందేరం

అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున భూ పందేరం చేయడానికి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమౌతోంది. తాజాగా విడుదల చేసిన టూరిజం పాలసీ ఇందుకొక నిదర్శనం. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాయితీలతో పాటు, భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విధాన పత్రం పేర్కొంది. అంతేకాదు, ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను టూరిస్టు ప్రాజెక్టుల కోసం గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. 200 నుండి 500 కోట్ల రూపాయలు, అంతకుపైన పెట్టుబడులతో వచ్చే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు 'టైలర్ మేడ్'గా ఈ రాయితీలు అందించనుంది. ఇక్కడ ముఖ్యమైన విషయమేమిటంటే, వివిధ రకాల పారిశ్రామిక అవసరాల పేరిట ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి ఉన్నారు. సమైక్య రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాల్లోనూ ఈ సేకరణ ప్రక్రియ సాగింది. నయానో, భయానో ప్రజల నుంచి భూములను లాగేసుకుని పరిశ్రమల పేరుతో అస్మదీయ సంస్థలకు పందేరం చేశారు. ఇప్పటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలూ రాలేదు. ఆ భూముల్లో కొంత భాగం రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారు. ఇప్పుడు పర్యాటక రంగం కోసం కాబట్టి ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లోనే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను నామమాత్రంగా కూడా ప్రకటించక పోవడం గమనార్హం. విభజన తరువాత రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో 2015 అక్టోబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7.82 లక్షల ఎకరాలను సేకరించింది. వీటిలో అప్పటికప్పుడు కేటాయించేందుకు వీలుగా 2.73 లక్షల ఎకరాలు ఉన్నాయని కూడా తెలిపింది. ఇలా తక్షణ కేటాయింపు కోసం కొన్ని చట్టాల్లో సవరణలు కూడా తీసుకొచ్చింది. ఇవిగాక, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) పార్కుల పేరిట ప్రతి నియోజకవర్గానికి కనీసం 7,500 ఎకరాలు సేకరించడాన్ని అప్పట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని చాలా వరకు పూర్తి చేశారు కూడా! రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాగిన ఈ భూ లావాదేవీలు, కేటాయింపుల వ్యవహారంలో భారీ కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వివరాలను ఇవ్వాలని ఆదేశించిన జగన్మోహన్‌రెడ్డి ఆ తరువాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు వైసిపి ప్రభుత్వ హయాంలోనూ భూ దందా యథేచ్ఛగా కొనసాగింది. తాజా ఎన్నికల్లో గెలుపొందిన తరువాత ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు గనులు, అటవీశాఖపై విడుదల చేసిన శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వంలో లక్షల ఎకరాల్లో భూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ భూములను వెనక్కి తీసుకుని పేదలకు పంచాలని, మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను మాత్రం ఆయన ఇప్పటివరకు పట్టించుకోలేదు. రెండు ప్రభుత్వాలు రకరకాల పేర్లతో లక్షల ఎకరాల భూములను రైతుల నుండి లాక్కొని కార్పొరేట్లకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు పందేరం చేస్తున్నాయి. అయితే ఎక్కడా 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం, న్యాయమైన పరిహారం ఇవ్వడం వంటివి జరిగిన దాఖలాలు లేవు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## భారీ ఎదురుదెబ్బ

భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురుపడ్డారు. ఆ తర్వాత పోలీసులపై మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. దీంతో పోలీసు బలగాలు కూడా మావోయిస్టులపై ఎదురుకాల్పులకు దిగాయి. గురువారం తెల్లవారుజాము నుంచే పోలీసు బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. కూంబింగ్‌లో డీఆర్ జీ, ఎస్ టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, సెర్చ్‌ఆపరేషన్‌లో భాగంగా ఇప్పటివరకు యూనిఫాంలు ధరించిన ఏడుగురు గుర్తుతెలియని నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ ఐజీ పీ సుందర్?రాజ్ తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందన్నారు. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మర గాలింపు చేపట్టారు. తాజా ఎదురుకాల్పుల ఘటనపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ స్పందించారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఏడుగురు మావోయిస్టులను మట్టుబెట్టడంలో భద్రతా దళాలు విజయం సాధించాయని అన్నారు. 'ముందస్తు సమచారంతో ఈ రోజు(గురువారం) ఈ చర్యలు తీసుకున్నాం. గత ఐదేళ్లలో 219 మంది నక్సలైట్లు చనిపోయారు. కానీ ఈ ఏడాది ఇప్పటివరకు 220మంది నక్సలైట్లు మృతిచెందారు' అని ఛత్తీస్?గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ వెల్లడించారు. మరోవైపు, గత వారం రోజుల వ్యవధిలో ఇన్ఫార్మర్ల నెపంతో ఐదుగురు బీజేపీ కార్యకర్తలను మావోయిస్టులు దారుణంగా హత్య చేశారు. కాగా, డిసెంబర్ 15న కేంద్ర హోం మంత్రి అమిత్?షా బస్తర్?లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టు దళం యాక్టివ్ అయ్యిందని పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమై పోలీసులు, బస్తర్ రేంజ్?లోని నాలుగు జిల్లాల నుంచి దాదాపు వేయి మంది భద్రతా బలగాలను రంగంలోకి దింపారు. మావోయిస్టుల ఆచూకీ కోసం భారీ ఆపరేషన్ చేపట్టారు.

## ఆస్పత్రిలో ఘోర అగ్ని ప్రమాదం

స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. పోలీసులు, రెస్క్యూ బలగాలు ఆస్పత్రిలో చిక్కుకున్న రోగులు, సిబ్బందిని బయటికి తీసుకువస్తున్నారు. గాయపడినవారిని హుటాహుటిన సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న 40కి పైగా అంబులెన్స్‌లు గాయపడినవారిని చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు తరలిస్తున్నాయి. ఘటన జరిగిన ప్రాంతానికి జిల్లా కలెక్టర్ పూంగోడి, పళని ఎమ్మెల్యే ఐబీ సెంథిల్‌కుమార్ చేరుకున్నారు. పోలీసులు ప్రమాద ఘటనపై విచారణ ప్రారంభించారు. రిసెప్షన్ ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కావడం వల్లే ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని ప్రాథమికంగా నిర్ధరించారు. ఆ తర్వాత ఇతర అంతస్తులకు మంటలు వేగంగా వ్యాపించాయి. మంటల్లో చిక్కుకుని కొందరు, భారీగా ఎగిసిన మంటలు, పొగతో ఊపిరాడక మరికొందరు ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు. దిండిగల్ జిల్లా కలెక్టర్ ఎంఎన్ పూంగోడి ఈ ప్రమాద ఘటనపై మాట్లాడుతూ.. రెండు గంటల క్రితం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మంటలు చెలరేగాయి. ఇక్కడి రోగులను రక్షించి సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేర్పించారు. కొంత మంది ప్రాణనష్టం సంభవించవచ్చు. అయితే మృతుల సంఖ్యను.. వైద్యులు ధృవీకరించిన తర్వాత మాత్రమే నిర్ధరిస్తామని చెప్పారు.

## బిగ్ న్యూస్

సాయం కోరింది. ఇందుకోసం ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియా అభివృద్ధి బ్యాంక్ కూడా ముందుకొచ్చాయి. ఇప్పటికే ప్రపంచ బ్యాంక్ ఆమోదం తెలపగా.. ఇప్పుడు ఏడీబీ కూడా అడిగిన మేరకు రుణం ఇచ్చేందుకు సిద్ధమైంది. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.8 వేల కోట్ల రుణం కావాలని గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఆసియా అభివృద్ధి బ్యాంకును కోరింది. దీనిపై తాజాగా ఢిల్లీలో జరిగిన భేటీలో ప్రపంచ బ్యాంకు, ఇతర రుణాలిచ్చే సంస్థలు, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చించిన ఏడీబీ అధికారులు.. ఇవాళ మనీలాలో జరిగిన సమావేశంలో దీనికి ఆమోద ముద్ర వేసినట్లు తెలుస్తోంది. దీంతో తదుపరి ప్రక్రియ ప్రారంభించేందుకు మార్గం సుగమం అయింది. వచ్చే నెలలో ప్రపంచ బ్యాంక్ బోర్డు సమావేశం జరగనుంది. ఇందులో ఆసియా అభివృద్ధి బ్యాంక్ కూడా సంతకాలు చేయనుంది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ కలిసి అమరావతి రాజధానికి రూ.13500 కోట్లు రుణంగా ఇవ్వబోతున్నాయి. అందుకే ఇరు బ్యాంకులు కలిసి ఒప్పందంపై సంతకాలు చేస్తారు. మరో రూ.1500 కోట్లు కేంద్రం ఇస్తుంది. దీంతో గత కేంద్ర బడ్జెట్ లో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ చెప్పిన రూ.15 వేల కోట్లు అమరావతికి సమకూరినట్లే. ఐదేళ్ల తర్వాత ఈ రుణాల చెల్లింపు ప్రారంభమవుతుంది. ఆలోపు రాజధాని పూర్తి చేయాలి. అయితే ఆరునెలలకో వాయిదా చొప్పున 23 ఏళ్లలో ఈ రుణం క్లియర్ చేయాల్సి ఉంటుంది. దీన్ని చెల్లించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్ దెబ్బకు గూగుల్ షేక్ !

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. లక్షలాది అభిమానులు ఆయన్ను అభిమానిస్తుంటారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం పవన్ కల్యాణ్ పార్టీ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసిన పవన్ అన్ని స్థానాల్లో గెలిచి చరిత్ర సృష్టించారు. పవన్ కల్యాణ్ ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇక పవన్ కల్యాణ్ వైవాహిక జీవితం గురించి కూడా అందరికి తెలిసిందే. ఆయన మూడు పెళ్లిళ్లు చేసుకున్నారు. మొదటి ఇద్దరి భార్యలకు పవన్ కల్యాణ్ విడాకులిచ్చారు.అధినేత పవన్ కళ్యాణ్ రికార్డు సృష్టించారు. ఈ జాబితాలో పవన్ కళ్యాణ్ అయిదో స్థానంలో నిలిచారు. అలాగే ప్రపంచంలో అత్యధికంగా సెర్చ్ చేసిన నటుల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఏపీ ఎన్నికల్లో ఆయన రాణించడం, కేంద్ర రాజకీయాల్లో కూడా తనదైన పాత్ర పోషించడం వల్ల ఆయన పేరును అత్యధికంగా సెర్చ్ చేశారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చిరంజీవి తమ్ముడుగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన పవన్ కల్యాణ్ అనతి కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వరుస హిట్లను తన ఖాతాలో వేసుకుంటూ ఫుల్ పాపులారిటీని సొంతం చేసుకున్నారాయన. 10 ఏళ్ల పాటు ఒక్క హిట్ కూడా లేకపోయినప్పటికి ఆయనకున్న ఇమేజ్ ఏమాత్రం చెక్కుచెదరలేదంటే పవన్ క్రేజ్

## కేబినెట్ ఆమోదం

పూర్తిచేశారు. తొలి దశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని, తరువాతి 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ ఈ నివేదికలో సిఫారసు చేసింది. కోవింద్ కమిటీ తన నివేదికలో ఏకకాలంలో ఓటు వేయడం దేశప్రజల ఆకాంక్షలను సాకారం చేయడంలో సహాయపడుతుందని పేర్కొంది. ఒకేసారి ఐక్యంగా ఓటు వేయడం అనేది అభివృద్ధి ప్రక్రియను, సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తుందని.. ప్రజాస్వామ్య పునాదిని మరింత బలోపేతం చేస్తుందని తెలిపింది. ఏకకాలంలో ఓటింగ్ జరగడం వల్ల పారదర్శకత, సౌలభ్యం, ఓటరు విశ్వాసం గణనీయంగా పెరుగుతుందని కోవింద్ కమిటీ భావించింది. ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన పరికరాలు, సిబ్బంది, భద్రతా దళాల ముందస్తు ప్రణాళికను ఈ కమిటీ సిఫారసు చేసింది. తొలిసారిగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు ఉండవచ్చని నివేదిక పేర్కొంది. హంగ్ హౌస్ లేదా అవిశ్వాస తీర్మానం జరిగితే, మిగిలిన ఐదేళ్ల కాలానికి తాజా ఎన్నికలు నిర్వహించవచ్చని కోవింద్ కమిటీ పేర్కొంది.

జమిలి నేపథ్యం..

జమిలి.. పార్లమెంటుతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకూ ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం మనదేశానికి ఇదేమీ కొత్త కాదు. దేశానికి స్వాతంత్రం వచ్చాక.. 1951 నుంచి 1967 దాకా దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు జరిగాయి. తర్వాత వివిధ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కూలడం వల్ల మధ్యంతర ఎన్నికలొచ్చి జమిలి మాయమై ఆయా రాష్ట్రాల అసెంబ్లీల గడువులు మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వీటన్నింటినీ రానున్న సార్వత్రిక ఎన్నికలతో కలపాలంటే కొన్ని రాష్ట్రాల అసెంబ్లీల గడువును పెంచడమో, మరికొన్నింటిని తగ్గించడమో చేయాలి. లోక్‌సభ ముందస్తు ఎన్నికలకు వెళ్లినా ఈ మార్పులు తప్పవు. అయితే ఇందుకు రాజ్యాంగ పరంగా అవరోధాలున్నాయి.

ఏయే ఆర్టికల్స్ సవరణ అంటే..

దేశంలో వివిధ ఎన్నికల నిర్వహణ తీరుతెన్నులు, మార్గదర్శకాలకు ఉద్దేశించిన 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాల్సి ఉంటుంది. దీనితో పాటు పలు కీలక రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఆమోద ముద్ర వేయాల్సి ఉంటుంది. ప్రధానంగా కొన్ని రాజ్యాంగ సవరణలు అవసరం. లోక్‌సభ, రాజ్యసభల కాలపరిమితికి సంబంధించిన ఆర్టికల్ 83 సవరణ. రాష్ట్రాల అసెంబ్లీలకు ఐదేళ్ల గడువును నిర్దేశించే ఆర్టికల్ 172(1 ) సవరణ. అత్యయిక పరిస్థితుల సమయంలో సభకాల పరిమితిని ఏడాదికి మించకుండా పార్లమెంటు చట్టం ద్వారా వీలు కల్పించే ఆర్టికల్ 83(2) సవరణ. రాష్ట్రపతికి లోక్‌సభను రద్దు చేసే అధికారాలిచ్చే ఆర్టికల్ 85 ?(2) (బి) సవరణ. రాష్ట్ర అసెంబ్లీల రద్దు అధికారం గవర్నర్‌కు దాఖలు పరిచే ఆర్టికల్ 174? ( 2) ( బి ) సవరణ. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలనకు వీలు కల్పించే ఆర్టికల్ 356కి సవరణ. ఎన్నికల కమిషన్‌కు సంబంధించిన ఆర్టికల్ 324ను సవరణ.

## ఏపీలో ఇక అనాథలకు పెన్షన్

గుర్తించి పింఛను కల్పించాలని స్పష్టం చేశారు. ఆ తరువాత కూడా ప్రతి ఏడాది అన్నార్హుల జాబితాను అప్‌డేట్ చేయాలని సూచించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అన్నార్హులకు పింఛను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ సీఎం చంద్రబాబుకు తెలిపారు. రాష్ట్రంలో కరోనాలో తల్లితండ్రులు కోల్పోయిన చిన్నారులకు గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వాలు పలు రకాలుగా సాయం చేసాయి. వారిని ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు విద్యాభ్యాసం విషయంలోనూ సాయం చేసాయి. అయితే ఇంకా చాలా మందికి ఈ సాయం అందలేదు. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు కలెక్టర్లను వారికి కూడా పెన్షన్ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో విధివిధానాలు రూపొందించబోతున్నారు.

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారులకు పింఛను అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం ఇక్కడ అమరావతిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు పింఛన్లకు సంబంధించి చర్చలో ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. వచ్చే 3 నెలల్లో రాష్ట్రంలో తల్లిదండ్రులు చనిపోయిన చిన్నారుల వివరాలను సేకరించాలని, వారికి వెంటనే పింఛన్‌లు అందించే దిశగా చర్యలు చేపట్టాలని సమావేశంలో కలెక్టర్లకు సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. ప్రతి ఏటా జాబితాను సిద్ధం చేసి అప్‌డేట్ చేయాలన్నారు. త్వరలోనే చిన్నారుల పింఛన్లకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేస్తామని చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6 లక్షల మంది అనర్హులకు పింఛను పంపిణీ చేస్తున్నట్లు మంత్రి నారా లోకేష్ తెలిపారు.

**ఏపీలో ఇక వారికే పెన్షన్లు :** పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధిపై రెండవ రోజు కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు పెన్షన్లపై స్పందించారు. రాష్ట్రంలో వివిధ సామాజిక ఫించన్లు అర్హులకు అందేలా, అనర్హులను తొలగించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇందుకు సాంకేతిక, హైబ్రిడ్ విధానాలను వినియోగించి ఫిజికల్ వెరిఫికేషన్‌తో అనర్హులను తొలగించాలని సూచించారు. ముఖ్యంగా వికలాంగులకు జారీ చేసే సదరం సర్టిఫికెట్ల జారీలో అక్రమాలను పూర్తిగా నివారించాలని కలెక్టర్లకు చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.సర్టిఫికెట్లు జారీ చేసే డాక్టర్లు మెడికల్ బోర్డు మార్గదర్శకాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా పరిశీలించాలన్నారు. ఎక్కడైనా సదరం సర్టిఫికెట్ల జారీలో మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ దీనిపై స్పందిస్తూ.. రాష్ట్రంలో ప్రతి నెలా సుమారు 64 లక్షల సామాజిక ఫించన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్వయంగా సీఎం చంద్రబాబు ప్రతి నెల ఒక్కో జిల్లాలో ఒక గ్రామంలోని ఫించన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నారని గుర్తుచేశారు. అనర్హులు ఫించన్లు పొందుతున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో 26 జిల్లాల్లో ప్రతి మండలంలో ఒక గ్రామ, ఒక వార్డు సచివాలయంలో ఈ నెల 9,10 తేదీల్లో ఒక పైలెట్ సర్వే నిర్వహించారని వెల్లడించారు. సర్వేలో మొత్తం 10,958 ఫించన్లు తనిఖీ చేయగా వాటిలో 10,020 ఫించన్లు సక్రమంగా ఉండగా 563 అనర్హంగా ఉన్నట్టు గుర్తించామని శశిభూషణ్ తెలిపారు. అనర్హత గల ఫించన్లలో అధికంగా దివ్యాంగ ఫించన్లు ఉన్నట్టు తేలిందన్నారు.

## జగన్‌కు ప్రభుత్వం భారీ షాక్

మేరకు పల్నాడు ప్రాంతంలో ఉన్న భూములను స్వాధీనం చేసుకుంటూ స్థానిక తహసీల్దార్ ఉత్తర్వులు ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ ఈ భూములను పరిశీలించారు. జగన్ భూములను చెరబట్టారని ఆరోపించారు. దీని పైన జగన్ స్పందించారు. అధికారులు ఇచ్చిన నివేదికను ప్రస్తావించారు. ఇప్పుడు ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. భూముల వివాదం పల్నాడులో జగన్ సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ కోసం భూములు తీసుకున్నారు. వైఎస్ సీఎంగా ఉన్న సమయంలోనూ ఈ భూ కేటాయింపులు జరిగాయి. దీని పైన అప్పట్లోనే వివాదం చోటు చేసుకుంది. అయితే, ఆ తరువాత జగన్ ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. జగన్ –షర్మిల వివాదం లోనూ సరస్వతి పవర్ అంశం పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. కాగా, కొద్ది రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ పల్నాడులో సరస్వతి పవర్ కు కేటాయించిన భూములను పరిశీలించారు. ఆ సమయంలోనే 1324. 93 ఎకరాల భూమిని చెరబట్టారని ఆరోపించారు. అప్పటికే అధికారుల నుంచి ఈ భూముల పైన నివేదిక కోరారు. పవన్ ఎంట్రీతో సరస్వతికి కేటాయించిన భూముల్లో అటవీ, అసైన్డ్ లాండ్స్ ఉన్నాయనేది పవన్ ఆరోపణ. 34 ఎకరాల అసైన్డ్ భూమిని సైతం కబ్జా చేశారని పవన్ పేర్కొన్నారు భూములు ఇవ్వని వారిని బాంబు లతో బెదిరించారని చెప్పుకొచ్చారు. ఈ భూములను ఏకంగా జగన్ తాను అధికారంలో ఉండగా 50ఏళ్లకు లీజు తీసుకున్నట్లు జీవో విడుదల చేశారని మండిపడ్డారు. ఈ విమర్శల పైన జగన స్పందించారు. అధికారులు ఈ ప్రభుత్వ హయాంలోనే విచారించి ఎలాంటి ప్రభుత్వ భూములు లేవని చెప్పిన అంశాన్ని ప్రస్తావించారు. గతంలోనూ భూముల విషయంలో నాటి చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే.. తాను కోర్టుకు వెళ్లానని గుర్తు చేసారు. భూములు వెనక్కు తాను అక్కడ ఇతర సంస్థలు ఇచ్చిన ధర కంటే ఎక్కువ ఇచ్చి భూములు తీసుకున్నానని జగన్ వివరించారు. కాగా, ఇప్పుడు పల్నాడులోని సరస్వతి పవర్ లో అసైన్డ్ భూములను ప్రభుత్వం వెనక్కు తీసుకుం ది. మొత్తం 17.69 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. మాచవరం మండలం వేమవరంలో 13.80 ఎకరాలు, పిన్నెల్లిలో 3.89 ఎకరాలు వెనక్కు తీసుకుంది. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ ఉత్తర్వులు జారీ చేసారు. ఇక, ఇప్పుడు ప్రభుత్వ నిర్ణయం పైన జగన్ ఏ విధంగా స్పందిస్తారనేది చూడాలి.

## రైతుకు సంకెళ్లా?

గమనార్హం. ఈ విషయం రేవంత్ రెడ్డికి దృష్టికి రావడంతో సీరియస్ అయ్యారు. అధికారులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు సీఎం రేవంత్ రెడ్డి. రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారు. అంతేగాక, హీర్యానాయక్‌కు మెరుగైన వైద్యం అందించాలని సీఎం రేవంత్ ఆదేశించారు. కాగా, రైతు హీర్యానాయక్‌కు ఛాతినొప్పి రావడంతో మొదట సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించారు. ప్రస్తుతం హీర్యానాయక్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్ కుమార్ తెలిపారు. హార్ట్ బీట్ కొంచెం తక్కువగా ఉందన్నారు. గతంలో కూడా తనకు గుండె నొప్పి వచ్చిందని హీర్యానాయక్ చెప్పడంతో మెరుగైన చికిత్స కోసం పంజాగుట్ట నిమ్స్‌కు రిఫర్ చేశామని ఆయన తెలిపారు. దీంతో నిమ్స్ ఎమర్జెన్సీ విభాగంలో హీర్యా నాయక్ కు చికిత్స అందిస్తున్నారు. ఇది ఇలావుండగా, రైతుకు బేడీలు వేయడంపై బీఆర్ఎస్ వర్కింగ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుకు గుండెనొప్పి వస్తే బేడీలు వేసి ఆస్పత్రికి తరలించడం క్షమార్హం కాదని కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతులను కస్టడీలో చిత్రహింసలు పెట్టారని మెజిస్ట్రేట్ ముందు చెబితే... కుటుంబసభ్యులను కూడా కొడతామని బెదిరించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాట వినకపోవడమే వారు చేసిన తప్పా అని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బేడీలు వేస్తారా? అని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు హీర్యానాయక్ ఏమైనా ఉగ్రవాదా? దోపిడీ దొంగా? అని ప్రశ్నించారు. రైతుల భూములు లాక్కుంటారని.. తిరగబడితే అరెస్టు చేస్తారని ధ్వజమెత్తారు. అనారోగ్యంతో ఉన్న రైతుకు బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకెళ్లడం హేయమైన చర్య అని అన్నారు.

## వైసీపీకి గుడ్ బై

అవంతి శ్రీనివాస్, భీమవరం ఎమ్మెల్యే పదవి అనుభవించిన గ్రంథి శ్రీనివాస్ తాజాగా ఆ పార్టీ అధికారం కోల్పోవడంతో పార్టీని వీడారు. ఇవాళ వీరిద్దరూ వరుసగా పార్టీకి తమ రాజీనామాలు సమర్పించారు. అనంతరం వీరిద్దరూ ప్రెస్ మీట్లు పెట్టి తాము వైసీపీని ఎందుకు వీడాల్సి వచ్చిందో వివరించారు. అలాగే తమ భవిష్యత్ ప్రణాళికల్ని కూడా వివరించారు. ఇవాళ ఉదయం వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేస్తూ వైఎస్ జగన్, విజయసాయిరెడ్డికి లేఖలు పంపిన మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ తన రాజీనామా వెనుక కారణం వెల్లడించారు. ప్రజలు ఐదేళ్ల పాటు పాలించాలని కూటమికి తీర్పు ఇచ్చారని, కానీ జగన్ దాన్ని గౌరవించకుండా ధర్నాలకు పిలుపునిస్తున్నారని, అందుకే వైసీపీని వీడుతున్నట్లు అవంతి పేర్కొన్నారు. వైసీపీలో కార్యకర్తలు ఐదేళ్లు నలిగిపోయారని, పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని సూక్తులు కూడా చెప్పారు. అదే సమయంలో కుటుంబం కోసం సమయం వెచ్చించేందుకు రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు అవంతి తెలిపారు. మరోవైపు అవంతి బాటలోనే వైసీపీ కి రాజీనామా చేసిన భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కూడా ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతానని ప్రకటించారు. గత ఐదేళ్ల పాలనలో భీమవరంలో ఎన్నో ల్యాండ్ మార్కు పనులు, మంచి పనులు చేశానని, తనపై ఎన్నో కుట్రలు పన్నారని ఆరోపించారు. విలువలను పాటించ కుండా తప్పుడు ప్రచారాలు కూడా చేశారని అన్నారు.ఏ పార్టీలోకి వెళ్ళాలి అనే నా నిర్ణయం త్వరలోనే చెబుతానని, కుటుంబ సభ్యుల సూచనలు, నిర్ణయంతో ముందుకు సాగుతానని,ఎక్కడ గౌరవం ఉంటుందో అక్కడే ఉంటానని అన్నారు.

## అత్యంత ఆహ్లాదకరంగా భాష్యం విద్యాసంస్థల అంతర్గత క్రికెట్
# ప్రీమియర్ లీగ్ పోటీలు








**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం జిఎంసి బాలయోగి స్టేడియం నందు రెండు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ పోటీలకు భాష్యం పాఠశాలల జోనల్ ఇన్చార్జి జవ్వాది వెంకట శ్రీనివాస్ అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ పోటీలకు అమలాపురం, ముమ్మిడి వరం, కొత్తపేట, రావులపాలెం, మండపేట, పాలకొల్లు, నరసాపురం, తాటిపాక, మలికిపురం, శాఖల నుండి 270 మంది సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. ఈ పోటీలలో సీనియర్స్ విభాగంలో ముమ్మిడివరం బ్రాంచ్ విన్నర్ అమలాపురం బ్రాంచ్ రన్నర్ గాను జూనియర్స్ విభాగంలో అమలాపురం బ్రాంచ్ విన్నర్ గాను పాలకొల్లు బ్రాంచ్ రన్నర్ గా నిలిచారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అమలాపురం డిఎస్పి టి ఎస్ ఆర్ కె ప్రసాద్ పెడియాట్రీషియన్ డాక్టర్ కే సత్య రేవతి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయా శాఖల ప్రిన్సిపల్స్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులు గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విజేతలను భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు, మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్ అభినందించారు.

# కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాం

### కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరిస్తా ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే తరగతి గదుల అపరిశుభ్రతపై విద్యార్థులకు హితబోధ చేసిన ఎమ్మెల్యే కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల వసతుల కల్పన,సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. ఈ మేరకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను పిలిపించి 3 పేస్ విద్యుత్తు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.బాలుర,మరియు బాలికల మరుగుదొడ్లకు సంబంధించిన పనులను త్వరితగతిన చేస్తామని తెలిపారు.నీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తామని చెప్పారు. అలాగే కళాశాల అభివృద్ధి అహర్నిశలు కృషి చేస్తానని సత్యానందరావు అన్నారు.పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు ఎమ్మెల్యే హితబోధ సమీక్ష అనంతరం క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులను కలుసుకున్న ఎమ్మెల్యే సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మహిళా విద్యార్థులు సైకిల్ స్టాండ్ కావాలని కోరడంతో తక్షణమే ప్రత్యామ్నాయ మార్గం చూపించారు.అలాగే వర్షాకాలంలో స్లాబ్ లీకవడంతో నీరు చేరుతుందని విద్యార్థులు చెప్పడంతో లీకు సమస్యను పరిష్కరించేందుకు పైన స్లాబ్ వేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్లాస్ రూము అపరిశుభ్రంగా ఉండటంతో కళాశాల అంటే దేవాలయం వంటిదని దాన్ని పరి శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యా ర్థుల నోటు పుస్తకాల కాగితాలు ఇలా చెల్లాచెదురుగా పడేయడం మంచి పద్ధతి కాదని క్లాస్ రూమును శుభ్రం ఉంచుకోవాలని సత్యానంద రావు విద్యార్థులకు హితబోధ చేశారు.

# నన్నయలో యువ ఉత్సవ్



**రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో గురువారం జిల్లా స్థాయి 'యువ ఉత్సవ్' కార్యాక్రమం ఉత్సాహంగా సాగింది. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విసి వై.శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ జి.సుధాకర్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి దూలం కిషోర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి శ్రీనివాసరావు మాట్లాడారు. నేటి ఆధునిక ప్రపంచంలో యువత సెల్ ఫోన్‌తో ఎక్కువ సమయం గడుపుతుందన్నారు. దానికి భిన్నంగా సాంస్కృతిక కార్యక్రమాలపై దృష్టి సారిస్తే ఆరోగ్యంతో పాటూ ఆనందం కలుగుతుందన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగుపడతాయని తెలిపారు. యువ ఉత్సవ్ లాంటి కార్యక్రమాలు నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. వారిలోని ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు. రిజిస్ట్రార్ జి.సుధాకర్ మాట్లాడుతూ 2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచీలా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి దూలం కిషోర్ మాట్లాడుతూ సైన్స్ మేళా ఎగ్జిబిషన్ గ్రూప్, సోలో, పెయింటింగ్, పద్యాలు రాయడం, ఫొటొగ్రఫి, వక్తృత్వం, సాంస్కతిక కార్యక్రమాలకు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని చెప్పారు. ఈ పోటీల్లో విజేతలను రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. సాంస్కృతిక రాజధాని రాజ మహేంద్రవరంలో నిర్వహించిన ఈ పోటీల్లో యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు, ఎగ్జిబిషన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పోటీల్లో విజేతలకు నగదు బహుమతులు అందించారు.

## పిఠాపురం శ్రీపాద శ్రీవల్లభ దత్తాత్రేయ దర్శనంతో
# సకల సౌఖ్యాలు సిద్ధిస్తాయి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీపాద శ్రీవల్లభ దత్తాత్రేయ దర్శనంతో సకల కోరికలు తీరుతాయని హైదరాబాద్ నిజాంపేట శ్రీపాద శ్రీవల్లభ దత్త పీఠం దత్త పీఠాధిపతి శ్రీలత దత్త మాతాజీ అన్నారు.సనాతన ధర్మం పరిరక్షణ ,లోకశాంతి కాంక్షిస్తూ ఈనెల మూడో తేదీన విజయవాడ కనకదుర్గమ్మ దేవిని దర్శించుకొని అక్కడ నుండి పాదయాత్రగా బయలుదేరి బుధవారం ఆమె బృందంతో కాకినాడ చేరుకున్నారు. కాకినాడలో బస చేసిన దత్త మాతాజీ మీడియాతో శ్రీపాదవ శ్రీ వల్లభ స్వామి గాని దత్తాత్రేయ స్వామి గాని స్వర్ణ మాత్రేన సంతృస్తుడు మనం వేల సంవత్సరాల తపస్సు చేసిన భగవంతుడు రాడేమో గాని,శ్రీపాద శ్రీ వల్లభుడు,దత్తాత్రేయ స్వామి వివిధ రూపాల్లో మనకు దర్శనం ఇస్తారు.యోగి లాగా, బైరాగిడి లాగా భైరవుడు లాగా, మునీశ్వరుడిలా, పిచ్చివాడు లాగా, మానవుడు రూపేణా దర్శనం ఇస్తారు.మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూపంలో దత్తాత్రేయ స్వామి ఎంత నిదర్శనం చూపించాడంటే, ఆయన్ని దత్తపుత్రుడు అన్నందుకు పిఠాపురాన్నే "దత్తత" చేశారు స్వామివారు.మీరందరూ ఒక్కసారి స్వామి దగ్గరికి వెళ్లి ఒక్కసారి నమస్కారం చేస్తే కోరిన కోర్కెలు తీర్చే గొప్ప మహాత్భాగ్యం ప్రసాదిస్తారుస్వామి . దానికి తొలి నిదర్శనం పవన్ కళ్యాణ్. తర్వాత నిదర్శనం నేనే నని శ్రీలత మాతాజీ అన్నారు.గత



ఏడాది పురం పురం పాదయాత్ర చేసినందుకు స్వామి స్వయంగా వచ్చి దత్తపీఠం ప్రసాదించారు.అంతటి మహాత్రమైనస్వామి దత్తాత్రేయస్వామి ,శ్రీపాద శ్రీవల్లభ స్వామి.కాకినాడ జిల్లా పిఠాపురంలో గల శ్రీపాద శ్రీవల్లభ ,బాపనాచార్యుల పీఠానికి గురువారం చేరుకుని భజన కార్యక్రమం ఇంకా సవిత్య కాఠకాగ్నిచయన మహా హోమంలో పాల్గొంటామని, అనంతరం దీక్ష విరామిస్తామని ఆమె తెలిపారు.

# వైసీపీ నిర్లక్ష్యం - మెడికల్ కాలేజీకి శాపం

పార్టీ ఆఫీసు కట్టుకున్నారు ▸ మెడికల్ కాలేజీని పట్టించుకోలేదు

పూర్తికావడానికి ఏడాది పడుతుంది ▸ ఆర్భాటం తప్ప మౌలిక సదుపాయాలు కల్పించలేదు

విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ పరిశీలన







**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ పాలనలో నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరించ డంవల్లే రాజమండ్రి మెడికల్ కాలేజీ భవనాలు పూర్తి కాలేదని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. బుధవారం సాయంత్రం ఆయన కూటమి నాయకులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజీకి సమీపంలో ఆర్.అండ్.బి అతిథి గృహం వద్ద ప్రభుత్వ స్థలంలో అవినీతి సొమ్ముతో అడ్డగోలుగా వైసీపీ కార్యాలయాన్ని మూడు నెలల్లో పూర్తి చేసిన ఆ పార్టీ నాయకులు ప్రజలకు ఉపయోగపడే మెడికల్ కాలేజీ భవనాలు పూర్తి చేయడంలోను మౌలిక సదుపా యాలు కల్పించేందుకు శ్రద్ధ చూపలేదని విమర్శిం చారు. దీంతో మెడికల్ విద్యార్థులు కనీసం మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఈ కాలేజీ విషయంలో వైసీపీ నాయకులు క్షమించ రాని తప్పులు చేశారు. ఊరంతా ఫ్లెక్సీలు వేసుకుని ప్రచార ఆర్భాటం చేశారు తప్ప పనులు సమీక్షించ లేదు. పూర్తి చేయలేదు. మౌలిక సదుపాయాలు కల్పిం చలేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ వల్ల వైసీపీ నాయకులకు ఎలాంటి ఉపయోగం ఉండదు. అందుకే మాజీ సీఎం జగన్ దీని గురించి పట్టించుకో లేదన్నారు. నాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, స్థానిక వైసీపీ ప్రజా ప్రతినిధులు ఏం పీకారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యేగా తాను, కూటమి నాయకులు, ఆసుపత్రి కమిటీ సభ్యులు కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తూ రెండో సంవత్సరం విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా రూమ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా వచ్చి చూసి నిధులు విడుదల చేశారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు చూస్తే వచ్చే జూన్ నాటికి కూడా పూర్తి కాదని కనీసం సంవత్సరం పడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈలోగా వచ్చే విద్యార్థులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. విద్యా వైద్యానికి ఎన్డీయే కూటమి ప్రాధాన్యం ఇస్తున్నందున పనుల నాణ్యతలో రాజీ పడకుండా చూస్తున్నామని తెలిపారు.

అధికారులకు ఇంకా పాత వాసనలు పోలేదని మెడికల్ కాలేజీ ప్రాంగణంలో వైఎస్ విగ్రహం ఏర్పాటు చేశారని, దీన్ని తొలగించాలని మంత్రి సత్యకుమార్ చెప్పి ఆరునెలలు అయిందన్నారు. ఇంత వరకు ఎందుకు తొలగించలేదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నిలదీ శారు. విద్యాలయాల్లో రాజకీయ నాయకుల విగ్ర హాలు ఏంటీ, వెంటనే తోలగించి వేరే చోట పెట్టాలని, మార్చకపోతే ఇక్కడి వారే ఇక్కడినుంచి మారతారని హెచ్చరించారు. వైఎస్ఆర్ అంటే అభిమానం ఉన్నా ఇక్కడ ఏర్పాటు చేయడం సరికాదని, ఇదే విషయాన్ని మంత్రి సత్యకుమార్, ఇప్పుడు తాను చెబుతున్నానని అన్నారు. మెడికల్ కాలేజీ పనులు ఎలా జరుగుతున్నాయని మంత్రి సత్యకుమార్ అడిగారని, నిధులు ఇస్తున్నాం..పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఇదీ మా కూటమి ప్రభుత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేల చిత్తశుద్ధి అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, యాళ్ల ప్రదీప్,అబ్దుల్లా,మరుకుర్తి రవి యాదవ్,రాయి అప్పన్న బాబు,కేబుల్ మురళి,కవులూరి వెంకటరావు, అజ్జరపు రమేష్, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి,గుత్తుల సత్యనారాయణ,తుల్లి పద్మ, మోతా నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

# కంప్యూటరై జేషన్ ప్రక్రియ నెలాఖరు నాటికి పూర్తి చేయాలి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం డిసెంబర్ 12: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు బహుళ ప్రయోజనకరంగా ఉన్నప్పుడే మరింత శక్తివంతంగా ఆర్థికంగా లాభదాయకంగా రూపాంతరం చెందగలవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు. స్థానిక కలెక్టరేట్లో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అమలు కమిటీ సమావేశం జిల్లా జాయిం ట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా సహకార అభివృద్ధి కమిటీ, సంయుక్త వర్కింగ్ కమిటీ జిల్లాస్థాయి అమలు కమిటీల సమావేశం సభ్యులతో నిర్వహించి పలు అభివృద్ధి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కంప్యూటరై జేషన్ ప్రక్రియ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశిం చారు. అదేవిధంగా సహకార సంఘాలలో ఇతర వ్యాపారాలు అయిన పెట్రోల్ బంకులు నిర్వహణ జలజీవన్ మిషన్ కింద త్రాగునీటి పైపులైన్లు ఏర్పాట్లు జన ఔషధీ కేంద్రాల నిర్వహణ, కామన్ సర్వీస్ కేంద్రాలు రైతుల కొరకు అమలు చేయాలని ముమ్మిడివరంలో బహుళార్ధ మల్టీపర్పస్ ప్రయోజన గోదామును నిర్మాణాన్ని పూర్తి చేసి ఆ యొక్క వసతులు ఈ నెలాఖరు నాటికి అందుబాటులోకి తేవాలన్నారు.

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి**



ప్రాథమిక సహకార సంఘాల ఆర్థిక బలోపేతం దిశగా ప్రభుత్వ పటిష్ట మైన చర్యలు చేపట్టిందని తెలిపారు. మత్స్య , పశు సంవర్ధక విభాగాలలో మల్టీప ర్పస్ సంఘాలను ఏర్పాటు చేయాలని అదేవిధంగా పాల ఉత్ప త్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు నూతనంగా మల్టీప ర్పస్ సహకార సంఘాలను ఏర్పాటు చేస్తూ వివిధ రంగాల ఆర్థిక ప్రగతికి చేయూత నిందించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆదాయ వనరులు పెరగడంతోపాటు పాడిపరిశ్రమ, చేపల పెంపకం, నిల్వ వంటి బహుళక ప్రయో జనకర కొత్త రంగాల్లో కొత్త ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కంప్యూటరీకరణ ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు బలోపేతం కానున్నాయన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘా లను నాబార్డుతో అనుసంధానం చేసి డిజిటలైజేషన్, సపోర్ట్ సిస్టమ్స్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ సాఫ్ట్వేర్ ను నాబార్డు రూపొం దించిందన్నారు. దీనివల్ల ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాలలో సమర్ధత ఆన్లైన్ సేవలు అందుబా టులోకి వస్తాయన్నారు. బ్యాంకుల మాదిరిగా సహ కార సంఘాలను డిజిటలై జేషన్ చేసి అక్రమాలకు చెక్ పెట్టాలన్న లక్ష్యంతో సంఘా లలో సాంకేతిక సేవలను అందుబాటులోనికి తేవడం జరుగుతోందన్నారు. సహకార సంఘాల ఆర్థిక స్థితిగతు లను మెరుగుపర చడానికి ఆర్థిక చేయూతను అం దించాలన్నారు. ప్రాంతీయ అసమతుల్యతలను తొలగించి వ్యవసాయ అనుబంధ రంగాలలో సహకార అభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ జిల్లా సహకార అధికారి మురళీకృష్ణ, సభ్యులు నాబార్డ్ డీజీఎం స్వామి నాయుడు జిల్లా వ్యవసాయ అధికారి వి బోసుబాబు ఏడి మార్కెటింగ్ కె విశాలాక్షి డిసిసిబి సీఈవో రామచంద్రరావు పశు సం వర్ధక శాఖ సహాయ సంచాల కులు విజయ రెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల సీఈవోలు తదితరు లు పాల్గొన్నారు.




## రామచంద్రపురం వాసి పెండ్యాలకు డాక్టరేట్

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురానికి చెందిన జ్యోతిష్యులు పెండ్యాల సూర్యనారాయణ శర్మకు తిరుపతి మహతి ఆడటోరియంలో డాక్టరేట్ ప్రదానం చెయ్యడం జరిగింది. బెంగళూరుకు చెందిన ఎస్ వి వి యూనివర్సిటీ లో మెడికల్ అస్ట్రాలజిలో పీ హెచ్ డి పూర్తి చేసిన సందర్భంగాఈ నెల 11 వ తేదీన, యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవం సభలో డాక్టరేట్‌తో పాటు, జ్యోతిష్య ఆచార్య పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు గాయత్రి బ్రాహ్మణ సమితి ట్రస్ట్ అధ్యక్షులు విల్లూరి కృష్ణనంద మూర్తి,తటవర్తి రాఘవరాజు,ఆరాధి శ్రీధర్, తటవర్తి శ్రీనివాస్,బంధకవి రామారావు, బులుసు శివశంకర శాస్త్రీ అభినందనలు తెలియచేసారు.



### క్రాస్ సంస్థ ద్వారా జరిగే సేవా కార్యక్రమాలపై
## విద్యార్థులకు వివరణ

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గురువారం12.12.2024 డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ( ఢిల్లీ నారాయణ) ఆదేశాల మేరకు ఓడలరేవు రేవులో గల బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా యువ ఉత్సవాలలో పాల్గొని రెడ్ క్రాస్ సంస్థ ద్వారా జరిగే సేవా కార్యక్రమాలను రెడ్ క్రాస్ జాయింట్ ట్రెజరర్ జల్లి సుజాత మరియు బాలరాజు విద్యార్థిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు మెండి కమల , విశ్వనాథం ఫీల్డ్ కోఆర్డినేటర్ రత్న ప్రసాద్ పాల్గొన్నారు.





శుక్రవారం 13/డిసెంబర్/2024
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### హైదరాబాద్ హైకోర్టు జడ్జి సూర్యేపల్లి నంద చేతుల మీదుగా కామదేను పురస్కారం

**కామధేను పురస్కార గ్రహీత రామంను సత్కరించిన ఎమ్మెల్యే బండారు**




**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.ఆర్ అంభేత్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన డాక్టర్ పెద్దింటి రామం ఇప్పటి వరకు 100 రికార్డులు 17 అవార్డులు అందుకున్న సందర్భంలో విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ సత్యవోలు రాంబాబు ఆద్వర్యంలో హైదరాబాద్ హైకోర్టు జడ్జి సూర్యేపల్లి నంద చేతులు మీదుగా కామదేను పురస్కారం అందించారు. సందర్భంలో రామంను కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ ఇన్ని రికార్డులు అవార్డులు అందుకున్న అరుదైన వ్యక్తులలో పెద్దింటి రామం ఒక్కరని ఆయన కొత్తపేట వాసి కావడం మనందరికీ గర్వకారణం అని అన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రామం ను సన్మానించారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్వగృహం వద్ద జరిగిన ఈసన్మాన కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్. గుబ్బల మూర్తి. బండారు వీరబాబు రెడ్డి శ్రీనివాస్ సిద్ధంశెట్టి సత్యనారాయణ మసకపల్లి త్రిమూర్తులు బొక్క ప్రసాద్ దంగేటి చంటి కొప్పిశెట్టి ప్రసాద్ దంగేటి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావు కముజు వరప్రసాద్ చిట్టూరి శీను కుడుపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రభుత్వానికి అన్ని విధాల మిల్లర్లు సహకరించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడంలో ప్రభుత్వానికి అన్ని విధాల సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాతి మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని మిల్లర్ల యజమాన్యాలతో సమావేశం నిర్వహించి గోనెసంచులు సరఫరా, హమాలీల అందుబాటు, మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్‌లో జాప్యాలు, కనీస గిట్టుబాటు ధరల కల్పన అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిల్లర్లు రైతాంగానికి మంచి నాణ్యమైన గోనె సంచులు సరఫరా చేయాలని సూచించారు. ధాన్యం లోడుతో మిల్లులకు చేరే వాహానాలు అన్లోడింగ్‌లో జాప్యాలు వివరించాలని ఆయన కోరారు. అవసరమైనంత మంది హమాలీలను వంతుల వారీగా 24/7 నియమించుకోవాలని సూచించారు. అన్లోడింగ్ లో జాప్యాలకు పాల్పడే మిల్లర్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతిమంగా ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇప్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతుల నుండి ఫిర్యాదులు మిల్లర్లపై వస్తే సహించేది లేదని ఆమె మిల్లర్లకు సూచించారు. ప్రభుత్వ ధాన్యం యొక్క తేమ శాతాన్ని కొంతమేర సడలించడం జరిగిందని, తేమ శాతం రైతు సేవా కేంద్రంలో నమోదు కాబడిందే ఫైనల్ అని ఆమె స్పష్టం చేశారు. తేమ శాతం పేరున మిల్లర్లు ఎట్టి పరిస్థితుల లోనూ ఎటువంటి తరుగులు ధాన్యం కొనుగోలు సందర్భంలో రైతులకు విధించరాదని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గ దర్శకాలను మిల్లర్లు తప్పనిసరిగా ఆచరిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. సీఎంఆర్ బియ్యం డెలివరీ గోదాముల వద్ద కూడా అవసరాల మేరకు హమాలీలను నియమించుకొని జాప్యాలను నిలువరించాలన్నారు. సాంకేతిక సహాయకులు సీఎంఆర్ డెలివరీ ప్రక్రియను సమర్థవంతంగా తనిఖీ చేయాలని లేని పక్షంలో కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు. మిల్లర్లు ఏ, బి, రిజిస్టర్లు స్టాక్ రిజిష్టర్లు ధాన్యం కొనుగోలు సీఎంఆర్ డెలివరీ సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో తనిఖీ సందర్భంలో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. అదేవిధంగా ఎంత పరిమాణంలో ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారో ఆ యొక్క వివరాలను ప్రాపర్ గా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. జిల్లాకు రెండు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని లక్ష్యంగా నిర్ధారించారని ఆమె స్పష్టం చేశారు. కొంతమంది మిల్లర్లు బహిరంగ మార్కెట్లో నేరుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని మీరు తప్పనిసరిగా కనీస మద్దతు ధరలు చెల్లించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఆశాజనకమైన దిగుబడులు వచ్చాయని రైతాంగానికి ధాన్యం సొమ్ములు కూడా నిర్దేశిత 48 గంటలలోపే తమ బ్యాంకు ఖాతాకు జమవుతున్నాయన్నారు. మిల్లర్లకు ఎగుమతుల అవకాశం కూడా కల్పించడం జరిగిందన్నారు. గోనె సంచులు సరఫరాలో తప్పనిసరిగా ఆడిట్ పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ బాల సరస్వతి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎ.ఉదయ భాస్కర్, జిల్లా పౌర సరఫరాల శాఖ సహాయ మేనేజర్ నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కాకి నాగేశ్వరరావు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

### పార్కు శుభ్రపర్చిన వాకర్స్ క్లబ్ సభ్యులు

**ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె ప్రభావం**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట బురుగుంట చెర్వు వైఎస్ఆర్ పార్కులో పనిచేస్తున్న మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె చేపట్టారు. దీంతో వర్కర్స్ సమ్మె పార్కు పై పడింది. పార్కులో పువ్వులు, ఆకులు రాలిపోయి వాకింగ్ ట్రాక్ శుభ్రత లేక చెత్త నిండివుండడంతో వాకర్స్ కు ఇబ్బందిగా మారింది.

దీంతో క్లబ్ అద్యక్షులు కోన సత్యనారాయణ,వాకర్స్ సిహెచ్ భాస్కరరాజు, ఉపాధ్యక్షులు రెడ్డిరాజు, గంపల సత్యప్రసాద్, గనిశెట్టి శ్రీనువాస్, లంక సత్యనారాయణలతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం చేసి శుభ్రత చేసారు. వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని క్లబ్ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పసాని రామకృష్ణ, కోనేవీర్రాజు, సుంకర పుష్పలత, జైనుల్ అబిదీన్, లాల, మహిళా వాకర్స్, తదితరులు పాల్గొన్నారు.

## హలో వైసీపీ ఛలో అమలాపురం

**రామచంద్రాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ పిలుపు**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి ర్యాలీగా రైతు సమస్యలపై అమలాపురంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేయుటకు స్థానిక నాయకులు, మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ లు,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,సర్పంచులు, ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలుతో కలిసి పిల్లి సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. అన్నదాతకు అండగా వైయస్సార్సీపి ఉంటుందని, కాని దగా చేస్తున్న కూటమి సర్కార్‌పై నిరసన గళం వినిపించేలా, ఈ నెల డిసెంబర్ 13న జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు రైతులతో ర్యాలీ విజ్ఞాపన పత్రం అందజేస్తునాం అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ ఆఫీస్ లో కరపత్రం విడుదల చేశారు. తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ 20,000 ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని,ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాల్సిందేనని, అలానే దళారీ వ్యవస్థను తొలగించాలని, తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమ లెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలనే డిమాండ్ లతో కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని సూర్యప్రకాష్ అన్నారు.ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలి, రైతుపై అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలని ప్రత్యేకంగా డిమాండ్ చేస్తాం అని అన్నారు.

### అధికారులు సమక్షంలో ద్రాక్షారామ దేవస్థానంలో హుండీల లెక్కింపు



**రామచంద్రపురం నియోజక వర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం ద్రాక్షారామం ఈరోజు దేవస్థానం లో హుండీల లెక్కింపు కార్యక్ర మం జరిగినది. 26-09-2024 నుంచి 12-12-2024 వరకు అనగా 78 రోజులకు గాను ఆలయ హుండీల ద్వారా ఆదాయం 56,01, 095 రూపాయలు, బంగారం 94.100 గ్రాము లు, వెండి 552 గ్రాములు మరియు అన్నదానం హుండీల ద్వారా ఆదాయం 1,09,670 రూపాయిలు వచ్చినదని దేవస్థాన సహాయ కమిషనర్ అల్లు వెంకట దుర్గా భవాని మీడియాకు తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం డివిజన్ ఇన్స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్, అర్చకులు సిబ్బంది సేవా సిబ్బంది భక్తులు ముప్పనపల్లి గణేష్, నామ వెంకన్న బాబు, దవులూరి రామ కృష్ణ పెంకే సాంబశివరావు, అల్లం రామకృష్ణ,ఆళ్ల బుజ్జి,నవీన్,కర్ర నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలో
## గెలుపు కోసం 444 మంది కృషి

**పేపకాయల రాజు**



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** పట్టభద్రుల గళాన్ని శాసనమండలిలో విని పించేందుకు సిద్ధంగా ఉన్నానని పేపకాయల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికలలో తన విజయానికి 444 మంది కృషి చేస్తారన్నారు. ఎన్నికలలో పూర్తిస్థాయి సాంకేతికతను ఉపయోగించుకుంటామన్నారు. నిరుద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, విద్యావేత్తల మద్దతుతో ఎన్నికల బరిలో దిగుబోతున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు 6 జిల్లాలలో 2,61,728 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు అయ్యారు. డిసెంబర్ 30 తర్వాత ఓటర్ల సంఖ్య 3,33,000 దాటే అవకాశం ఉందన్నారు. ఆరు జిల్లాల్లో ఉన్న 440 పోలింగ్ స్టేషనులకు ఏర్పాటు చేయబోతున్న అబ్జర్వర్లు ఓటు హక్కు ఉన్న ప్రతి పట్టభద్రుని దగ్గరికి వెళ్లి ఎన్నికలపై అభిప్రాయాన్ని సేకరిస్తారన్నారు. ఓటర్ స్మార్ట్ ఫోన్ లేదా కీప్యాడ్ ఫోన్ వాడుతున్నారా... ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్ ఉపయోగిస్తున్నారా... ఓటర్ కు ఎన్నికలు సందర్భంగా నా ప్రచారానికి అవసరమైన ఒక ప్రత్యేకమైన యాప్ ఉందా లేదా గుర్తిస్తారన్నారు. 440 మంది అబ్జర్వర్లు, 4గురు కో ఆర్డినేటర్లు మొత్తం 444 మందితో కలిసి నేను పనిచేయడానికి ప్రణాళిక రూపకల్పన జరుగుతుందన్నారు. నా ప్రచారంకోసం మిత్రులకు, బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు 1-2ు3-4-5 ఫార్మేట్ రూపొందిస్తున్నానని తెలిపారు. ఒకేసారి 1000 మందితో వీడియో లేదా టెలి కాన్ఫరెన్స్‌లో మాట్లాడేందుకు ఏర్పాట్లు చేస్తున్నాను. రోజుకు 30,000 మంది చొప్పున 10 రోజుల్లో 3 లక్షల పట్టభద్రులతో మాట్లాడేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని తెలిపారు.

### మీడియా ప్రతినిధులపై దాడి చేయడం ఆయనకున్న
## అహంకరానికి, దిగజారుడుతనానికి నిదర్శనం




**కొత్తపేట, ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** సినీ నటుడు మోహన్ బాబు జర్నలిస్ట్ పై దాడి చేయడాన్ని కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండిస్తు డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం ఆలమూరు పోలీస్‌స్టేషన్లో ఎస్సై అశోక్, డిప్యూటీ తహశీల్దార్ సుబ్బ రాజుకు కోనసీమ ఆలమూరు మండల ప్రెస్స్ క్లబ్ అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించి, ఫిర్యాదు చేశారు .ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ సమాజంలో పెద్ద మనుషులు లాగ చలామణి అవుతూ విచక్షణ కోల్పోయి క్రూరంగా ప్రవర్తిస్తున్నారాని, జర్నలిజంలో ఇది ఒక చీకటి రోజు అని అభివర్ణించారు. జర్నలిస్టుపై దాడి చేసిన మోహన్ బాబు పై కేసును నమోదు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఇకముందు జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని, దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.వారి ఇంటి దగ్గర న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా ప్రతినిధులపై దాడి చేయడం ఆయనకున్న అహంకరానికి, దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. మోహన్ బాబు వెంటనే మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కోనసీమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ కర్రీ పుర్ణ రెడ్డి, సెక్రటరీ గోపాల కృష్ణ, ట్రెజెరర్ గంట మధు, సభ్యులు యర్రంశెట్టి ఏసుదాస్, కొలపత్తి సురేష్, నాగబాబు, రాము, పంది సురేష్, ప్రభాత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ వర్కర్స్ సమ్మె తాత్కాలిక వాయిదా

**ఈ నెల 18న రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతామని ప్రభుత్వం హామీ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది మూడు రోజులుగా చేపట్టిన సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నెల 18 న రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చారని యూనియన్ ప్రెసిడెంట్ పి.సుబ్బరాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా తమ విధులకు హాజరవుతున్నట్లు డిప్యూటీ ఏక్సిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసుకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వై. తాతారావు, కప్పల సురేంద్ర, కోశాధికారి టేకి వెంకన్న, సభ్యులు పాలపర్తి సురేష్ కన్న,పిట్టా ప్రవీణ్ కుమార్, గంధం మధు,గంటి నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి కంటే ముందే పండుగ వాతావరణం నెలకోల్పుతాం

- రాష్ట్ర పండుగలా సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపి పోటీలు నిర్వహిస్తాం : ఎమ్మెల్యే సత్యానందరావు
- లొల్ల లాకుల వద్ద కేరళ స్థాయిలో పడవల పోటీలు

**కొత్తపేట ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిస్తున్నామని ఆ స్ఫూర్తితో ఆత్రేయపురం మండలం లొల్ల లాకుల వద్ద సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు రాష్ట్ర పండుగలా చేపడతామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.లొల్ల లాకుల వద్ద పలు ప్రభుత్వ శాఖలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే గోదావరి జిల్లాలకు ప్రత్యేక స్థానం ఉంటుందని గుర్తుచేశారు.కానీ సంక్రాంతి కంటే ముందే లొల్ల లాకుల వద్ద పండుగ వాతావరణం నెలకొనేలా గోదావరి ట్రోఫీ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.అందరి సహకారంతో ఈ వేడుకలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. రంగవల్లుల పోటీలు,ఈత పోటీలు,పడవల పోటీలు,గాలి పతంగుల పోటీలు మొదలగునవి జరుగుతాయని,కేరళ స్థాయిలో పడవ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీలు నిర్వహిస్తామని బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి,స్థానికులకు పూర్తి స్థాయిలో పండుగ వాతావరణం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని భవిష్యత్తులో లొల్ల లాకులను మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు, ముళ్ళపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో పయనించాలి

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం:ప్రతి ఒక్కరూ ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో పయనించాలని జీసస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు, విజయ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఎస్ విజయబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక శ్రీనివాస్‌నగర్‌లో సేనాధిపతి చిన్న రాజు (ల్యాబ్ రాజు),రేవతి దంపతులు నిర్వహించిన క్రిస్మస్ ఐక్య వేడుకల్లో డాక్టర్ విజయబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అన్ని దేశాలు జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని పేర్కొన్నారు.ఏసుప్రభు చూపిన శాంతి మార్గంలో నడవడం ద్వారా ప్రపంచ దేశాల మధ్య ప్రేమపూర్వ వాతావరణ నెలకొంటుంది అన్నారు. ఈ వేడుకల్లో పాస్టర్ ఏలియా, సేనాధిపతి కృష్ణ, సేనాధిపతి శాంత, రౌతు సహదేవుడు, కే.నారాయణరావు, ఎం.గంగరాజు, కే.తాతాజీ, సుధీర్ తదితర దైవ సహాయకులు క్రీస్తు శాంతి బోధలను నిర్వహించారు.



## బిజెపి సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం

**- యెనిమిరెడ్డి మాల కొండయ్య**

**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రత్తిపాడు బీజేపీ పార్టీ కార్యాలయంలో ఈరోజు మండల అధ్యక్షులు కందా వీరాస్వామి ఆధ్వర్యంలో మండల బూత్ కమిటీల నియామకం, పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు ప్రత్తిపాడు, ఏలేశ్వరం రూరల్ మండలాల పరిశీలకులు యెనిమిరెడ్డి మాలకొండయ్య పాల్గొని ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, ఏ ఆర్‌ఓలకు ఎన్నికల విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ సింగిలీదేవి సత్తిరాజు, రాజా కింగ్‌బాబు రాజు, జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్,సీనీయర్ నాయకులు చింతాకుల రామకృష్ణ, గున్నాబత్తుల రాజబాబు,మండల ప్రధాన కార్యదర్శి ఇంటి బాబూరావు,బీజేపీ నాయకులు కరెడ్ల చక్రి,కొండి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.





## 27వ రోజు జీడిపిక్కల కార్మికుల ధర్నా



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మూసివేసిన ఫ్యాక్టరీని తెరిపించాలని కోరుతూ గురువారం 27 వ రోజు చిన్నింపేట జీడిపిక్కలు ఫ్యాక్టరీ కార్మికులు ధర్నా నిర్వహించారు. కార్మికుల ఆందోళనలకు మద్దతుగా సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యులు మానుకొండ లచ్చ బాబు, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్ రావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్టుబడిదారులు నిరంతరం శ్రమను దోచుకుని లాభాలు పొంది తమ స్వార్థం కోసం కార్మికులను రోడ్డున పడేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలు తీసుకురావడం వల్లనే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు. జీడి పిక్కల ఫ్యాక్టరీని మూసివేసి 409 మందికి కార్మికుల ఉపాధి లేకుండా చేసినా ప్రభుత్వానికి కానీ ప్రజాప్రతినిధులకు గాని కనీసం జాలి లేదని ఆరోపించారు. అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా మూసివేయడం అన్యాయమని తక్షణమే ఫ్యాక్టరీ తెరిపించి కార్మికుల న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన లిబరేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని, కార్మికుల పోరాటాలకు వెన్నుదన్నుగా ఉంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, చక్రధర్, గోవిందు, ఆది, రవి, వీరబాబు, అన్నపూర్ణ, దేవి, చంటి ఉన్నారు.

## గిడ్డి ఈశ్వరి ఆదివాసుల మీద కేసులు పెడితే సహించేది లేదు

**- ఖండించిన ఆదివాసీ జెఎసి చింతూరు మండల కమిటీ**



**.చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి జిల్లా పాడేరు మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి ఆదివాసుల ప్రతినిదా లేక ఆదివాసేతరుల ప్రతినిదా అని ఆదివాసీ జెఎసి చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి.నరేష్ శించారు.చింతూరు లో శీలం. తమ్మయ్య అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల గొంతుక ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసిపై కేసులు పెట్టి బయపెట్టాలనుకోవడం ఆమే భ్రమ అని ఎద్దేవ చేసారు.ఎన్నికలు సమయంలో మాత్రమే తాము ఎస్టీలమని చెప్పుకుని పదవిలోకి వచ్చి ఏజెన్సి చట్టాలకు విగతం కలిగిస్తున్న నాన్ ట్రైబల్స్ కు వత్తాసు పలకడమేమిటని, ఇటువంటి వారిని ఎట్టిపరిస్థితుల్లో సహించబోమని ఆగ్రహం వ్యక్తంచేశారు. అలాగే తన వ్యవహార శైలిపై తెలుగుదేశం పార్టీ అదిష్టనానికి పిర్యాదు చేయనున్నట్టు ఆదివాసీ జెఎసి తెలిపారు. ఈమే ద్రోహపురిత చర్యలపై పిర్యాదులతో సరిపెట్టుకోకుండా, ప్రజల వద్దకు తీసుకువెళ్ళి ఎండగడతామన్నారు. తమ హక్కుల కోసం నిరంతరం పనిచేస్తున్న ఆదివాసి జెఎసి నాయకులపై నిరాదరమైన పెట్టికేసులు పెట్టి బయపెట్టాలని యత్నిస్తున్న ఈమే చర్యలు అవివేకమేనని ఎద్దేవా చేశారు. గిడ్డి ఈశ్వరి పాడేరులో రోడ్డుకు ఇరువైపులా నాన్ ట్రైబల్స్ చేపట్టిన అక్రమ నిర్మాణాలను కాపాడడం కోసమని, ఉతహుటిన అమరావతికి పగేత్తడం సిగ్గు చేటని, నాన్ ట్రైబల్స్ ను వెనకేసుకొస్తున్న విధానం చూస్తుంటే ఆమే ఆదివాసులకు ఎంత ద్రోహం చేస్తుందో అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాడేరు, అరుకులోయ, రంపచోడవరం ప్రాంతాలలో జాతీయ రహదారి నిర్మాణం వలన భూములు కోల్పోయిన ఆదివాసుల కోసం గాని, 1/70 చట్టం, జివో 3 రద్దు విషయంలో గిడ్డి ఈశ్వరి ఒక్కమాట మాట్లాడిన దాకలాలు చూడలేదని, నాన్ ట్రైబల్స్ కు ఎదో అన్యాయం జరిగిపోయినట్టు తెగ భాదపడిపోతున్నారని అన్నారు. నిజంగానే ఆదివాసుల సమస్యల కోసం అమరావతి వెళ్లి ఉంటే అందరం సంతోసించేవాల్లమని, ఈమెకు జాతీయ రహదారి నిర్మాణంతో భూములు కోల్పోయిన ఆదివాసులు భాధితులుగా కనిపించాకపోవడం విద్దురంగా ఉందని విస్మయం వ్యక్తంచేశారు. ఆదివాసి ప్రతినిదినన్న కనీస బాద్యతను కూడా విస్మరించిన ఈమే ప్రజలపై పెత్తనం ఏమిటని, చట్ట సభలలో షెడ్యూల్డ్ ప్రాంత చట్టాల పరిరక్షణకు కృషి చేయవలసి ఉండగా, 1/70 భూ బదలాయింపు నిషేద చట్టానికి విరుద్దంగా నాన్ ట్రైబల్ కు తన లాడ్జిలో వాట రాసి ఇవ్వడం ద్రోహపురితమైన చర్య అని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నాన్ ట్రైబల్స్ కు ఊడిగం చేసే గిడ్డి ఈశ్వరి లాంటి కుహన రాజకీయ నాయకులు చేస్తున్న ఆదివాసీ వ్యతిరేక చర్యలను ప్రశ్నించాలని, ఇటువంటివారిని ఆదివాసులు తమ ప్రతినిదులుగా చట్ట సభలకు పంపితే, రేపటిరోజున ఆదివాసి చట్టాలు, రిజర్వేషన్లు రద్దుకావడం తద్యమని, పోలవరం, బాక్సైట్ తవ్వకాలు, 1/70 భూ బదలాయింపు నిషేద చట్టం, ఐదో షెడ్యూల్డ్ సవరణలపై ఉమ్మడి శాసనసభలో ఇదే జరిగిందని హెచ్చరించారు. ఆదివాసేతరులకు వత్తాసుపలికే గిడ్డి ఈశ్వరి లాంటి ఆదివాసి వ్యతిరేకులకు పదవులు కట్టబెడితే ఆదివాసుల పక్షాన ఉండే అవకాశమే లేదని, ఇటువంటి ద్రోహులను రాజకీయల నుండి శాశ్వతంగా తరిమికొట్టకపోతే భవిష్యత్తులో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటువంటి వారి చర్యలను ఆదివాసి జెఎసి సహించబోదని స్పష్టం చేసారు. ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర సోషల్ మీడియా ద్వారా అనుచితమైన, వ్యక్తిగత విమర్శలు చేయలేదని, గిడ్డి ఈశ్వరి ఆదివాసీ ప్రజా ప్రతినిదిగా ఆదివాసులకు చేస్తున్న ద్రోహపూరిత చర్యలు గురించి మీడియా ముందు పెట్టారని, తన నిజస్వరూపం బయట పదేసారికి కేసులతో బయపెట్టాలని చూస్తున్నారని ఎద్దేవాచేశారు. ఇకనైనా తన అహంకారాన్ని విడనాడి తాను చేసిన తప్పిదాలను సరిచేసుకుని ఆదివాసుల పక్షాన ఉండాలని, అలాకాకుండా తనను గద్దెనెక్కించిన ఆదివాసులపై యజమాయిసి చేయాలనీ చూస్తే రాజకీయ సన్యాసం తప్పదని హెచ్చరించారు.

## మాలల మహాగర్జనను విజయవంతం చేయండి

**మండల మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన నాయకులు**



**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండల కేంద్రమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో మండల మాల మహానాడు నాయకులు ఈనెల 15న గుంటూరులో జరిగే మాల మహా గర్జన సభకు మండలంలోని మాల సోదరులంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా గుంటూరులో మాలల మహాగర్జన సభ జరుగుతుందని, ప్రస్తుత ప్రభుత్వాలు వర్గీకరణ చేస్తే దళితుల మధ్య భేదాభిప్రాయాలు సృష్టించే విధంగా ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఈ మలల మహా గర్జన సభ గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని, దాన్ని వ్యతిరేకిస్తూ మాలలంతా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అతి పెద్ద సామాజిక వర్గం మాల సామాజిక వర్గం అని, గనుక ఇప్పటికైనా మాలలు ఐకమత్యంతో కలిసి ముందుకు వచ్చి ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్‌ను రద్దుచేసి ఎస్సీ వర్గీకరణను విరమించుకోవాలని డిమాండ్‌తో మాల సమాజం కొరకు మండలంలోని మరియు రాష్ట్రంలోని మాలలంతా మాలల మహా గర్జన సభకు గుంటూరుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జక్కల ప్రసాద్ బాబు, దడాల బుజ్జిబాబు, పినిపే నాగేంద్రరావు , దుప్పి అదృష్ట దీపుడు ఇతర ఎస్సీ నాయకులు మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

## కారు దగ్ధం చేసింది కలప స్మగ్లర్ల పనే

**- సరివేల గ్రామం వద్ద కారు దగ్ధం చేసింది మావోయిస్టులు కాదు**
**- ఘటన వివరాలు వెల్లడించిన చింతూరు ఏ ఎస్పీ**



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ నందు గత మూడు రోజుల కిందట చింతూరు మండలం సరివేల గ్రామం వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు కారు దగ్ధం చేసిన విషయం తెలిసిందే కాగా ఈ ఘటనకు పాల్పడింది మావోయిస్టుల పనే అని అన్ని పత్రిక చానల్లో ప్రసారమవుతున్న నేపథ్యంలో చింతూరు పోలీసులు ఈ ఘటన వివరాలు విచారణ చేపట్టారు ఈ క్రమంలో ఈ ఘటన కు పాల్పడింది కలప తరలించే స్మగ్లర్లు చేశారని విచారణలో తేలడంతో ఈ వివరాలను చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళ్తే ఈ నెల 10వ తేదీన తెల్లవారు జామున సుమారు 4గంటల ప్రాంతంలో సరివేలా గ్రామం వద్ద జాతీయ రహదారిపై మహేంద్ర కారు దగ్ధం జరిగిందని ఈ కారులో యటపక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గుంటుపల్లి మనోజ్ కుమార్ ,చెక్క గణేష్ లు ఇద్దరు చింతూరు మండలం పెగ గ్రామానికి చెందిన సోడే నాగయ్య అనే వ్యక్తి వద్ద టేకు కలప దిమ్మలను అక్రమంగా కొనుగోలు చేసి వీరు ఆ టేకు దిమ్మాలను కారులో ఎక్కించుకుని అక్కడినుండి వంక గూడెం గ్రామం మీదుగా సరివెల వద్ద జాతీయ రహదారిపై భద్రాచలం వైపు వెళ్తుండగా సరివేళ గ్రామం దాటాక కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద మూత్ర విసర్జనకు దిగగా అక్కడ సిగరెట్ తాగడం కోసం ఆగిపుల్ల వెలిగించడంతో అప్పటికే కారులో పెట్రోల్ బాటిళ్లు ఉండటంతో ఆ అగ్గిపుల్ల మంట కు పెట్రోల్ బాటిళ్లు ఉండటంతో మంట వ్యాపించి కారు పూర్తిగా దగ్ధం అయిందని తెలిపారు.దీనిని వాస్తవాలు పూర్తిగా తెలియకుండా ఇది మావోయిస్టుల పనే అని ప్రచారం చేయడం మంచిది కాదని ఏ ఎస్పీ తెలిపారు.వాస్తవాలు తెలియకుండా ప్రజలు కూడా ఎటువంటి వదంతులు నమ్మ వద్దని తెలిపారు. ఈ ఘటన కు పాల్పడినా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని అలాగే వారి వద్ద ఉన్న ఒక ఆటో,ఒక మోటర్ సైకిల్ అలాగే కలిపోయిన్ కారు సీట్లను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ తెల్లం దుర్గాప్రసాద్, చింతూరు ఎస్సై రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి లారీ నడిపినందుకు కారాగారం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మద్యం తాగి లారీని నడిపిన కారణంగా ఓ లారీ డ్రైవరుకు 15 రోజుల పాటు జైలు శిక్షను విధించిన వైనమిది. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీహరిబాబు గురువారం మీడియాకు ఓ ప్రకటనలో వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉదయం సుమారు 10.30 గంటలకు ప్రత్తిపాడు వైపు నుండి అన్నవరం వైపునకు వస్తున్న ఎపి 39 వియు 9198 లారీ డ్రైవర్ పూర్తిగా మద్యం తాగిన మత్తులో ఉండి తన లారీని అటూ ఇటూ ప్రమాదకరంగా నడుపుతున్నాడు. దీనిని గమనించిన ఒక బాధ్యత గల పౌరుడు అన్నవరం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే సదరు లారీని ఆపి, డ్రైవరుని మిషన్ ద్వారా పరీక్షించి, అతను మద్యం సేవించి ఉండి కూడా వాహనాన్ని నడుపుతూ ఉన్నట్టు ధృవీకరించు కున్నారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకుని అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసును నమోదు చేసారు. ఆపై అతన్ని ప్రత్తిపాడు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయమూర్తి కాటం భాను సమక్షంలో హాజరుపరచారు. ఎవరైనా వాహన చోదకులు మద్యం తాగి వాహనాలను నడిపే ముందు వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారనే విషయా న్ని, తాగి నడపడం వల్ల ఊహించని ప్రమాదాలు జరిగి, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం కఠిన శిక్షలను విధిస్తుందనే విషయాన్ని విధిగా గుర్తు పెట్టుకోవాల్సిందిగా అన్నవరం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.శ్రీహరిబాబు ప్రజలను ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## కాకినాడ సెజ్, సీపోర్టులను బెదిరించి లాక్కున్నారు

**- రైతులకు టీడీపీ ద్వారానే న్యాయం...**
**- మాజీ ఎమ్మెల్యే వర్మ**




**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** గన్నులు చూపించి బెదిరించి భయపెట్టి కాకినాడ సెజ్, సీపోర్టులను వాటాలుగా విభజించి మాజీ సీఎం వైఎస్ జగన్ తన బినామీలకు ధారాదత్తం చేసి రైతులకు అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అప్పటి వైసీపీ పాలనపై విరుచుకుపడ్డారు. సెజ్ కోసం సేకరించిన సుమారు 2000 ఎకరాల డీ నోటిఫికేషన్ భూమిలో 14 ఎకరాల భూమిని అప్పటి మంత్రి, తుని ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా కొనుగోలు చేసింది వాస్తవం కాదా అని వర్మ ప్రశ్నించారు. తమ టీడీపీ ప్రభుత్వం రైతులకు పెట్టేదే గాని వారిని దోచుకునేది కాదని వారిపై మండిపడ్డారు. గురువారం కాకినాడలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో కాకినాడ సెజ్, సీపోర్ట్ గురించి తమ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. తమ ప్రభుత్వం రైతులకు ఏ విధంగా న్యాయం చేసిందో, చేయనుందో తెలియజేసేందుకు వైసీపీ నేతలైన దాడిశెట్టి రాజా, వంగా గీత, కురసాల కన్నబాబులకు ఛాలెంజ్ చేశానని అయినా వారు దాన్ని స్వీకరించలేదన్నారు. సెజ్ రైతులకు ఎకరాకి 10 లక్షలు పరిహారం ఇస్తే చాలని అప్పటి మంత్రి రాజా సమక్షంలో జీవోను రిలీజ్ చేశారని ఇప్పుడు దానిపై ఆయన గగ్గోలు పెట్టడం ఏంటంటూ ప్రశ్నించారు. సెజ్ రైతుల భూములను దాడిశెట్టి లాంటివారు చాలామంది దోచుకున్నారని వారందరినీ వెలికి తీస్తానని వర్మ చెప్పారు. యనమల మంత్రిగాను తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అమ్మిన భూములకు సుమారుగా 8వేల ఎకరాలకు గాను 160 కోట్లు ఇచ్చిన ఘనత అప్పటి సీఎం చంద్రబాబు అని చెప్పారు. టీడీపీ, చంద్రబాబు ఎల్లప్పుడు రైతుల పక్షపాతిగా ఉంటామని త్వరలోనే రైతులకు పరిహారం ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసి దోషులను శిక్షించి రైతులకు న్యాయం చేస్తామన్నారు అలాగే అరవిందో కాలుష్యం నుంచి మత్స్యకారులను ఆదుకుంటామని చెప్పారు. సెజ్, సీపోర్ట్ ఏ విధంగా జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ దక్కించుకున్నారో తాను చెప్పేందుకు వర్మ సిద్ధమన్నారు. ఐదేళ్లు మంత్రిగా రాజా నిద్రపోయి నేడు రైతులపై కపట ప్రేమ, కన్నీళ్లు కార్చడం రైతులు గ్రహించాలని చెప్పారు. తమ టిడిపి ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం ఆపాలని లేనిపక్షంలో ఇంకా ఎంతమంది బినామీ దారులు రైతుల భూములు లాక్కున్నారో బహిర్గతం చేస్తానని వర్మ హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టబద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, టీడీపీ నాయకులు సత్యానంద రెడ్డి, సూరిబాబు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం నుండి ప్రధాన నగరాలకు మరిన్ని విమానాలు ప్రారంభించాలి

**- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కోరిన కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు వాణిజ్య రాజధానిగా పేరుగాంచిన రాజమహేంద్రవరం నుండి దేశంలో ప్రధాన నగరాలకు విమాన సర్వీసులు నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కోరారు. గురువారం మధురపూడి విమానాశ్రయం నుండి దేశ రాజధాని న్యూఢిల్లీ కి ఇండిగో సంస్థ ఏర్పాటు చేసిన కొత్త విమాన సర్వీసు ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కే. రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని మోడీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం విమానయాన రంగం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమం అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మధురపూడి నుండి కొత్త విమాన సర్వీసుల ఆవశ్యకతను వివరించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలుగా పేరుగాంచిన తిరుపతి, షిరిడి నగరాలకు వెళ్లేందుకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలు విశాఖ విజయవాడ కు వెళ్లాల్సి రావడం కష్టతరంగా ఉంటుందని, దీన్ని అధిగమించేందుకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మధురపూడి విమానాశ్రయం నుండి నేరుగా తిరుపతి, షిరిడి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభించారని కోరారు. దీనిపై మంత్రి రామ్మోహన్ నాయుడు సానుకూలంగా స్పందించినట్టు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.



### షణ్ముఖపీఠంలో

## శ్రీ బాల లలిత త్రిపుర సుందరి, లలితదేవి హెూమం

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం కొంతమూరు గ్రామంలో వెలసిన షణ్ముఖ పీఠంలో శ్రీశ్రీ స్కంధస్వామి ఆధ్వర్యంలో షష్ఠి మహెూత్సవాలలో భాగంగా గురువారం ఉదయం శ్రీబాల లలిత త్రిపుర సుందరి, లలిత దేవి హెూమం పండితులతో వేద మంత్రాలు, శాస్త్రయుక్తంగా నిర్వహించడం జరిగింది. ఈ హెూమంలో కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా ముగిసిన సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహెూత్సవాలు

### - పల్లకిపై స్వామి వారి గ్రామోత్సవం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్టి మహెూత్సవాలు గురువారంతో ఘనంగా ముగిసాయి. ఆరు రోజులపాటు జరిగిన షష్ఠ మహెూత్సవంలో భాగంగా స్వామి వారి కళ్యాణం, శాంతి కళ్యాణం, స్వామి వారి గ్రామోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం షష్టి చివరి రోజు కావడంతో స్వామి అమ్మవార్ల పల్లకిపై గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కటకం సత్యనారాయణ, నీరుకొండ బాబ్జి, బదిరెడ్డి దొర, కోలా వీరేష్, మైరెడ్డి రాంబాబు, వుల్లి చల్లారావు, కామిశెట్టి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



# భరత్ పరువేలేని నువ్వా పరువు నష్టం దావావేసేది

- ఎన్నికల్లో ప్రజలు నీ పరువు మొత్తం తీసేశారు కదా
- టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల్లో రాజమండ్రి ప్రజలు చిత్తుగా ఓడిరచడంతో పూర్తిగా పరువు పోగొట్టుకున్న మాజీ ఎంపీ మార్గాని భరత్ సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు) పై పరువునష్టం దావా వేస్తాననడం హాస్యాస్పదంగా ఉందని నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా అన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గౌతమీ సూపర్ బజారు స్థలాన్ని లీజుకు ఇచ్చిన విషయంలో భరత్ అవినీతికి పాల్పడి అక్రమంగా లీజుకు ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బయటపెట్టారని, మంత్రి అచ్చెన్నాయుడుకి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంట్లో నువ్వు అవినీతికి పాల్పడకపోతే నిరూపించుకోవాలన్నారు. కనీసం మీడియా ముందుకు కూడా రావడానికి భయపడుతూ ఎమ్మెల్యేపై పరువునష్టం దావా వేస్తానని, మొక్కుబడిగా ఒక పత్రిక ప్రకటన చేశావని భరత్‌ను ఉద్దేశించి బుడ్డిగ రాధ అన్నారు. పైగా ఆదిరెడ్డి వాసును ఈవీఎం ఎమ్మెల్యే అని వ్యాఖ్యానించడం సరైన విధానం కాదన్నారు. 2019 ఎన్నికల్లో నువ్వు ఎంపీగా గెలిచినప్పుడు కూడా రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో అతనికి ఓట్లు తక్కువ వచ్చాయని గుర్తు చేశారు. అప్పుడూ ఇవే ఈవీఎంలు అతన్ని అతని నాయకుడు జగన్ ను గెలిపిం చాయి కదా... అలాంటి సమయంలో కూడా రాజమండ్రి సిటీలో టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి భవానీ భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచారుకదా అని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఆదిరెడ్డి వాసు చేతిలో ఘోర పరాజయం పాల్కైన భరత్ గ్రాఫ్ రోజురోజు కూపడిపోతోందన్నారు. సొంత పార్టీ వారే అతడిని దూరంగాపెడుతున్నారన్నారు. ఆర్యాపురం కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు, రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో భరత్ ను సొంత వైసీపీ వారే దూరంగా పెట్టడం ఇందుకు నిదర్శనం అన్నారు. దీంతో ఉడికిపోతూ లోపల అసూయతో రగిలిపోతూ ఆదిరెడ్డి వాసును ఈవీఎం ఎమ్మెల్యే అంటుంటే నీకు మతి భ్రమించిందని రాజమండ్రి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇకపై అలా అనే ముందు ఆలోచించుకో అని హితవు పలికారు. ఇప్పటికైనా సొల్లు కబుర్లు ఆపి చర్చకు రండి అని సవాలు చేశారు. ఆదిరెడ్డి కుటుంబానికి అవినీతి చేయాల్సిన అవసరం లేదన్నారు. నిత్యం ఎవరో ఒకరికి సాయం చేస్తుంటారన్నారు. అతని సొంత సామాజిక వర్గానికి చెందిన నటుడు రేలంగి వెంకట్రామయ్య విగ్రహం గోదావరి గట్టున పెట్టకుండా ఎంపీగా ఉన్న సమయంలో భరత్ రామ్ అడ్డుపడ్డారని అన్నారు. విగ్రహం దిమ్మ పగులకొట్టించారని విగ్రహం కమిటీ



వారే ఆవేదన చెందారన్నారు. సొంత కులానికే నువ్వు ఏం చేయలేదన్నారు. ఇక ప్రజలకు ఏం సాయం చేస్తావు అని ప్రశ్నించారు.

**15న దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఆవిష్కరణ:**
ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకారంతో లాలా చెరువు వద్ద ఏర్పాటు చేసిన శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహాన్ని ఈనెల 15 న ఆవిష్కరించనున్నట్లు బుడ్డిగ రాధ చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని చెప్పారు. అధికారంలో ఉన్న సమయంలో భరత్ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయలేక పోయారని విమర్శించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రాన్ని బుడ్డిగ రాధ, ఇతర నాయకులు విడుదల చేశారు. విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు చెల్లుబోయిన సూర్యనారాయణ మూర్తి, కడలి రామకృష్ణ,పిల్లి శ్యామ్,దాస్యం ప్రసాద్, కడియాల వీరభద్రరావు, సలాది ఆనంద్, కడియాల శ్యామ్, కడియాల శ్రీను, గుత్తుల సత్యనారాయణ, పాలిక సతీష్ పాల్గొన్నారు.

### పరిచయం అక్కర్లేని

## సామాజిక 'సేవ'కుడు గెడ్డం శివ





**కడియపులంక (కడియం), విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా యోగ క్షేమాల గురించి నిత్యం పరితపిస్తూ పరిచయం అక్కర్లేని సామాజిక సేవకుడు, రక్తదాత,చిరు సేవాసమితి అధ్యక్షుడు గెడ్డం శివ అని పలువురు కొనియాడారు. కడియం మండలం బుర్రిలంకకు చెందిన శివ పుట్టినరోజు సందర్భంగా శివ మిత్ర బృందం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రాజమండ్రిలోని ధన్వంతరీ బ్లడ్ బ్యాంక్ లో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని రక్త దానం చేసారు. వ్యక్తిత్వంలో ఉత్తముడు ఆపదలో అప్పుడు కష్టాలలో ఉన్నప్పుడు అభయమిచ్చే సేవకుడు, సమాజ శ్రేయస్సు కై పరితపించే నిస్వార్థ శ్రామికుడు క్రమం తప్పకుండా ప్రతి ఏటా పుట్టినరోజునే కాకుండా అవసరమైన పలుసందర్భాలలో బ్లడ్ బ్యాంక్ కు సహకరిస్తూ, రక్తదాతలను సమాకుర్చుతున్న గెడ్డం శివ అభినందనీయులని నిర్వాహకులు కొనియాడారు. బ్లడ్ బ్యాంక్ నందు రక్తదాతల సమక్షంలో కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటారు. అలాగే రాజమండ్రి ప్రియదర్శిని చెవిటి, మూగ, అనాధ ఆశ్రమం చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసిన మిత్ర బృందసభ్యులు పలురకాల పండ్లు, స్వీట్లు పంపిణి చేసి అనాధ చిన్నారులచే కేక్ కట్ చేయించి పంచారు. సేవకు చిరునామాగా నిలుస్తున్న శివ మిత్రబృంద సభ్యులను అనాధ ఆశ్రమ నిర్వాహకులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

### రోగులకు ఉచితంగా

## న్యూరోపతి నిర్ధారణ పరీక్షలు

### - పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్‌చే నిర్వహణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ద్వారా విద్య, వైద్యంతో పాటు సమాజాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రజల్లో చైతన్యం తేవడానికి తమ వంతు కృషిచేస్తున్నామని వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ లంక సత్య నారాయణ తెలిపారు. సంస్థ కార్యక్రమాల్లో భాగంగా స్థానిక టి-నగర్‌లో ఉన్న కార్యాలయంలో గురువారం న్యూరోపతి (నరాల బలహీనత) పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంక సత్య నారాయణతో పాటు నరవ గోపాలకృష్ణ, రెడ్డి రాజు, సంస్థ కార్యదర్శి దేవత సుధాకర్ మాట్లాడుతూ సంస్థ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ ఉచిత న్యూరోపతి నిర్ధారణ శిబిరం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు మహానుభావుల జీవిత చరిత్ర పుస్తకాలను, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను బానిసలు కాకుండా చూడటానికి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. దీపావళిలో వసతి గృహంలో ఉన్న చిన్నారులకు బాణా సంచాతో పాటు దుస్తులను అందచే సామన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఖరీదైన వైద్య పరీక్షలు చేయించుకోలేని వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో ఈ న్యూరోపతి శిబిరాన్ని ఏర్పాటు చేసామన్నారు.

సుమారు 200 మంది వరకు ఈ శిబిరంలో పరీక్షలు చేయించు కున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా అందచేసారు. సంస్థ చేస్తున్న కార్యక్రమాలను రెడ్డి రాజు ప్రశంసించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు గువ్వల వెంకటేశ్వరరావు, ట్రెజరర్ సిరికి నాయుడు, పమిడిపల్లి కోటేశ్వరరావు, బెవర సత్య నారాయణ, ఇమామ్, లక్కోజీ వీరభద్ర రావు, బెజవాడ రంగారావు, మురపాక రామకృష్ణ, ఇమామ్, కడియాల వీరభద్ర రావు, కాలెపు వీరభద్రరావు, కన్నాబత్తుల శ్రీనివాస్, చల్లగాలి రామరాజు, టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీరంగనాథస్వామి

## తిరువీధి మహెూత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతిఏటా గీతాజయంతి రోజున నిర్వహించే శ్రీ రంగనాథస్వామి,రామానుజా చార్యుల తిరువీధి మహెూత్సవం తాడి కోదండరామ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈమహెూత్సవం గత ఎనిమిది సంవత్సరాలుగాదిగ్విజయంగా నిర్వహిస్తూ తొమ్మిదో సంవ త్సరంలోకి అడుగిడింది. తిరువీధి మహెూత్సవం పల్లకి సేవతో ప్రారంభమై రంగనాథ స్వామి, రామాను జాచార్యులు అశ్వరూఢురై ఊరేగింపుగా సీతమ్మసందు నుండి బయలుదేరి ముఖ్య వీధుల గుండా స్థానిక వంకాయల వారి వీధిలో వేంచేసి ఉన్న అష్టలక్ష్మి దేవాలయం చేరుకుంది. ఆక్కడ రంగనాథ స్వామికి విశేష అర్చనలు జరిపించారు.

అనంతరం తీర్ధ ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో తాడి కోదండ రామ్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, భక్తులు, పురజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### డాక్టర్ పి మణికుమార్ కు

## గద్దర్ జాతీయ సేవ పురస్కారం



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మమత స్వచ్ఛంధ సేవ సమితి వారి ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా పి. గన్నవరం గ్రామంలో సాయితేజ జూనియర్ కళాశాలలో జరిగిన గద్దర్ జాతీయ సేవ అవార్డులలో భాగంగా మణి అన్న బ్లడ్ ఆర్మీ వ్యవస్థాపకుడు,గ్లోబల్ మానవహక్కుల సంఘం సమాచార హక్కు చట్టం -2005 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటగట్ల మణికుమార్ చేస్తున్న సేవలని గుర్తించి గద్దర్ జాతీయ సేవ పురస్కారంని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారధి ఛైర్మన్ డాక్టర్ వెన్నెల గద్దర్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్య నారాయణ, మమత స్వచ్ఛంధ సేవ సమితి వారు ఇతర ప్రముఖులు చేతులు మీదగా అందుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో మమత స్వచ్ఛంధ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోరుకోండ జాన్ మాట్లాడుతూ డాక్టర్ పెంటగట్ల మణికుమార్ చేస్తున్న ప్రజా సమ స్యలుపై నిరంతరం పోరాటం చేయుట, సమాచార హక్కు చట్టం-2005 పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, భారతీయ చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట, అనేక కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను గద్దర్ జాతీయ సేవ పురస్కారం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పి.గన్నవరం మాజీ శాసనసభ్యురాలు పాముల రాజేశ్వరి,మనం ఫౌండేషన్ డాక్టర్ కె.చక్రవర్తి, గాలికుమార్, వరంగల్ పోలిస్ కానిస్టేబుల్ కన్నె రాజు, క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బోడ్డేటి అప్పారావు, టి.టి.డి చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రంలోని వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న పార్టీ కుటుంబాలకు అండగా ఉంటాం

### - 4 కుటుంబాలకు ఆదిరెడ్డి ఆర్థిక సహాయం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ కుటుంబాలకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందచేశారు. స్థానిక 13వ డివిజన్‌కు చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న చెక్కా మరియమ్మకు, అలాగే అదే డివిజన్‌లో ఇటీవల మృతి చెందిన రాయుడు రవితేజ, పిల్లి కుమార్, సీహెచ్ పాపమ్మ కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పార్టీ కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. తాము తమ భవానీ ఛారి టబుల్ ట్రస్టు తరపున సహకారం అంది స్తాన్నారు. అలాగే ఆయా కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం నుంచి ఏమైనా ఆర్థిక సహకారం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి,పార్టీ నాయకులు చెల్లుబోయిన సూర్య నారాయణ మూర్తి, రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్రా చిన్ని,డివిజన్ ప్రెసిడెంట్ నగరబోయిన రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాయి అప్పన్నబాబు, మల్లెల శ్రీనివాస్, వై దేవీప్రసాద్, పసుపులేటి కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కౌతవరంలో గౌతు లచ్చన్న విగ్రహానికి అపచారం దారుణం

### - దోషులను కఠినంగా శిక్షించాలని లోడ అప్పారావు డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, కౌతవరం గ్రామంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహంపై బురద చల్లినందుకు నిరసనగా రాష్ట్ర శ్రీశయన సంఘ అధ్యక్షులు లోడ అప్పారావు, కృష్ణాజిల్లా శ్రీశైన సంఘ అధ్యక్షులు తోలాపు దుర్గా మహేష్, రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వాకా వెంకటేశ్వరావు గౌడ్ ఆధ్వర్యంలో విజయవాడ పడమట ఎన్ఎస్ఎం స్కూల్ దగ్గర ఉన్న సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభి షేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు వీరంకి గోపాలరావు, వీరంకి నాగేశ్వరరావు, మొండి జ్యోతి,విజయవాడ శ్రీశయన అధ్యక్షులు పెరుమాళ్ళ సూర్యనారాయణ, నెత్తల రమణ, కోలాపు జగదీష్, మొ ండి సురేష్, మొండి రాము, పామర్తి గోవిందు, పామర్తి సతీష్, వీరంకి నాగ మోహన గౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా లోడ అప్పారావు మాట్లాడుతూ లచ్చన్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పోరాటాలు చేసి అనేకసార్లు జైలుకు వెళ్లారని సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ గా పిలిపించుకున్న మహానుభావుడు లచ్చన్న అని గుర్తుచేసారు. బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి లచ్చన్న లాంటి మహనీయుడి విగ్రహంపై గుడ్లవల్లేరు మండలం, కౌతవరం గ్రామంలో బురద చల్లి అవమానపరచడం దారుణమన్నారు. ఈ ఘటనపై కూటమి ప్రభుత్వం విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఎమ్మెల్యేగా నల్లమిల్లి గెలుపు - నియోజకవర్గం అభివృద్ధి వైపు



**బిక్కవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** బిక్కవోలు మండలం ఇళ్ళపల్లి గ్రామంలో శరవేగంగా సిసి రోడ్ల నిర్మాణం రూ 44 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే నల్లమిల్లి 10 సిమెంటు రోడ్ల నిర్మాణం.. ఇప్పటికే 7 రోడ్లు పూర్తి.. మరో నాలుగు రోజులలో మిగతా 3 రోడ్లు పూర్తయ్యే అవకాశం కళకళలాడుతున్న ఇళ్ళపల్లి గ్రామం. ప్రజల కాలికి మట్టి అంటనీయని నల్లమిల్లి నాయకత్వం





# మంచు విష్ణు ప్రధాన అనుచరుడి అరెస్ట్

**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

మంచు మనోజ్ పై దాడి కేసులో కిరణ్ అనే వ్యక్తి అరెస్ట్

విష్ణు ప్రధాన అనుచరుడు కిరణ్ ను అరెస్ట్ చేసిన

పహాడి షరీఫ్ పోలీసులు

మూడు రోజుల క్రితం తనపై దాడి చేశారని మనోజ్ ఫిర్యాదు

మరో నిందితుడు వినయ్ రెడ్డి కోసం గాలిస్తున్న పోలీసులు



# భూ సమస్యల పరిష్కారవేదిక రెవెన్యూ సదస్సులు

## - రికార్డులను ఆన్లైన్లో సరి చూసుకోండి



## - జెసి చిన్న రాముడు

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు అన్నారు. గురువారం దోసకాయలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు ఆయన ఆకస్మికంగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూములకు సంబంధించి ఏ విధమైన సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. ఆన్లైన్లో అడంగల్, తమ భూమి పూర్తిగా ఆన్లైన్ అయిందో లేదో సరిచూసు కోవాలన్నారు. అదే విధంగా కొన్ని భూములకు సంబంధించి వివిధ రకాల మాన్యాలు, కాలువ భూములు, చుక్కల భూములు, ప్రభుత్వ భూములను 22ఏ క్రిందకు చేర్చడం జరిగిందన్నారు. రైతులు తమ జిరాయితి భూములు 22ఏ క్రింద నమోదు చేసినట్లయితే రెవెన్యూ అధికారులకు రికార్డులను చూపించి సరిచేసు కోవాలన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో క్రయ,విక్రయాలకు ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. రెవెన్యూ అధికారులు కూడా రైతుల రికార్డులను చూసి, సక్రమంగా ఆన్లైన్ చేయాలన్నారు. రైతులకు తెలియకుండా తమ భూములను ఎవరన్నా అన్యాక్రాంతం చేసిన, నకిలీ దస్తావేజులతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న, రైతులకు తెలియ కుండా తమ భూములను ఎవరైనా ఆన్లైన్ చేసుకున్న రెవెన్యూ సదస్సుల ద్వారా తెలియచేసి, తమ రికార్డులను సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కృష్ణ నాయక్, తాసిల్దార్ సుస్వాగతం, డిప్యూటీ తాసిల్దార్ సాయిరాం, వీఆర్వో వివివి శ్రీనివాస్, ఇంచార్జ్ సర్వేర్ నాగేంద్ర, అప్పారావు, రాజా రమేష్, గోపాల్ రైతులు పాల్గొన్నారు.

# కూటమి సారథ్యంలో చంద్రబాబు నాయుడు

# అర్ధ సంవత్సర పాలన పూర్తిగా "అర్ధ రహితం"

## వైఎస్ షర్మిలా రెడ్డి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:**

6 నెలల్లో ఇచ్చిన 6 సూపర్ హామీలకు దిక్కులేదు. మ్యానిఫెస్టోలో పెట్టిన 60 హామీలు పత్తాకు లేవు. మూడు సిలిండర్లలో ఈ ఏడాది సింగిల్ సిలిండర్ తో మమ అనిపించారు. 3 వేల నిరుద్యోగ భృతి ఊసే లేకుండా చేశారు. 20 లక్షల ఉద్యోగాలు అవిగో , ఇవిగో అంటున్నారు.స్కూల్ కి వెళ్ళే ప్రతి బిడ్డకు 15 వేలు ఇస్తామని తల్లులకు పంగనామాలు పెట్టారు. రైతుకి 20 వేల సహాయం చేసే పథకం అన్నదాత సుఖీభవను దుఃఖిభవ చేశారు. ప్రతి నెల 1500 రూపాయలు ప్రతి ఆడబిడ్డకు ఇస్తా మన్నారు..ఆడబిడ్డ నిధి ఎక్కడో అడ్రెస్ లేదు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఎప్పుడూ అంటే పండుగలు, పబ్బాల పేరు చెప్పి కాలయాపన చేస్తున్నారు. జూన్ 12 న తొలి సంతకం పెట్టిన DSC నోటిఫికేషన్ కే ఇప్పటికీ దిక్కులేదు. ఉచిత ఇసుక పథకంలో ఉచితం ఎక్కడా లేదు. బాబు 6 నెల్ల పాలన ఎలా ఉందంటే... "మండలానికి 3 మద్యం షాపులు.. 30 బెల్టు షాపులు. అభివృద్ధిలో 3 మాటలు... 30 గ్రాఫిక్స్ డిజైన్లు". మొదటి 5 ఏళ్లలో అరచేతిలో వైకుంఠం చూపిస్తే..



ఇప్పుడు మళ్ళీ అదే చేతిలో కైలాసం చూపిస్తున్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కాస్త " బాబు షూరిటీ... వడ్డింపులకు గ్యారెంటీ " లా మారింది. వచ్చిన 6 నెలల్లోనే 17500 కోట్ల రూపాయలు జనం నెత్తిన వేశారు. క్వాలిటీ మద్యం అంటూనే.. ధరలు పెంచి జనాలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఈ ఆర్థిక భారంపై మా తప్పేం లేదంటూనే జనం నెత్తిన మోపుతున్నారు. ఇచ్చిన హామీలు సంగతి ఏంటి అని అడిగితే.. చంద్రబాబు ఇప్పటికీ చెప్తున్న సమాధానం..రాష్ట్రం వెంటిలేటర్ పై ఉంది.. వైసిపి వాళ్ళు 5 ఏళ్లు అడవి పందుల్లా మేశారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. గాడిలో పెట్టాలి అంటున్నారు. నిజమే వైసిపి 5 ఏళ్ల పాలన దోపిడీ పాలన. దొంగల పాలన. నేల, నీరు, ఖనిజం , ఒకటేంటి..కన్ను పడిందల్లా కాజేశారు. వాళ్ళు తిన్నారు కాబట్టే...జనాలు బుద్ధి చెప్పారు. రాష్ట్రాన్ని దివాలా తీయించారు కాబట్టే 11 సీట్లకు పరిమితం చేశారు. మీరేదో ఉద్ధరిస్తారని మీకు పట్టం కడితే మీరు చేసేది ఏంటి ? ఈ 5 ఏళ్లు రాష్ట్రాన్ని గాడిలో పెడుతూనే ఉంటారా? ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టరా? ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేస్తూ.. గత ప్రభుత్వ తప్పిదాలను అడ్డుపెట్టుకుంటూ.. 6 నెలలు కాలయాపన చేశారు.

ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు. మీ 4.0 ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ ముగిసింది బాబు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా చూడండి.

# ఉత్సాహంగా కథారచన పోటీలో

# బాల రచయితలు





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బాల మందిరం, గోదావరి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఆదివారం బాలల కథా రచన పోటీలు రాజమహేంద్రవరం శ్రీ కందుకూరి వీరేశలింగం ఆస్తిక ఎస్ కే వి టి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగింది. ఈ కథా రచన పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో రెండు వందల మంది కి పైగా విద్యార్థినీ విద్యార్థులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు.4 వ తరగతి నుంచి 10 వ తరగతి వరకు చదివే ప్రభుత్వ మరియు ప్రయివేట్ విద్యాసంస్థల నుంచి చిన్నారులు పాల్గొన్నారు. పోటీ ప్రారంభానికి ముందు కథా రచన పై కార్యశాల (వర్క్ షాప్ ) నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కథల వల్ల ప్రయోజనాలు,కథలు ఎలా రాయాలి? వంటి అంశాలపై బాల మందిరం (మాధవ పట్నం) అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ విద్యార్థులకు అవగాహన కల్పించారు.గోదావరి బాలోత్సవం ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తులసి మాట్లాడుతూ గోదావరి బాలోత్సవం గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులలోని ప్రతిభా పాటవాలు వెలికి తీసేందుకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని, దానిలో భాగంగానే బాల రచయితలను ప్రోత్స హించాలానే లక్ష్యంగా ఈ కథల పోటీలు నిర్వహిస్తున్నామని,ఈ పోటీల్లో విద్యార్థులు రాసిన కథలలో 80 మంచి కథలను బాలల కథా సంపుటిగా త్వరలో పిల్లల పేరు తోనే ఒక కథల పుస్తకం ప్రచురిస్తా మన్నారు. ఉత్తమ బాల రచయితలను పుస్తకావి ష్కరణ సభ లో సత్కరించనున్నామని తెలిపారు. అనంతరం కథా రచన పోటీలో పాల్గొన్న బాల రచయితలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలమందిరం కార్యవర్గ సభ్యులు చక్రవర్తుల అనంత పద్మనాభా చార్యులు, సిహెచ్. శేషకుమారి, గోదావరి బాలోత్సవం కార్యదర్శి శ్రీసాయిబాబా, బాలోత్సవం కార్యనిర్వాహక సభ్యులు దొం˘బాబు, వినోద్, నవీన కుమారి, బాపిరాజు, నిశ్చల్, జోసఫ్, సుధ, పవన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సానిపాయు రోడ్డులో ఎర్రచందనం

# అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్టు

## 10 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**రాయచోటి, విశ్వం వాయిస్ న్యూస్:**

అన్నమయ్య జిల్లా రాయచోటి సమీపంలోని సుండుపల్లి-సానిపాయ మార్గం లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు స్మగ్లర్లు ను అరెస్టు చేసి, వారి నుంచి 10ఎర్రచందనం దుంగలు, ఒక కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశత్వంలో ఆర్ ఐ (రిజర్వ్) కె. సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ ఎస్ ఐ కేవస్ కె. లింగాధర్ టీమ్ గురువారం ఉదయం సుండుపల్లి-సానిపాయ మార్గం లో వాహనాలు తనిఖీ చేపట్టారు. ఒక వాహనం అతి వేగంగా వస్తూండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కారులో ఉన్న వ్యక్తులు దిగి పారిపోతుండగా వెంబడించి పట్టుకున్నారు. వారిని అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. వారితో పాటు పట్టుబడిన 10 ఎర్రచందనం దుంగలు, కారును తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కేరళ ప్రభుత్వంపై కేంద్రం కక్షసాధింపు



**గుంటూరు, విశ్వం వాయిస్ న్యూస్:**

దేశంలోనే ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు మానుకోవాలని కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కేరళ ప్రభుత్వంపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలను ఖండిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం గుంటూరులోని లాడ్జి సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నేతాజి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజరు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కొల్లిరంగారెడ్డి, ఏరువాక రైతుకూలీ సంఘం నాయకులు పాడిబండ్ల కోటేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు ఆర్.అంజిబాబు మాట్లాడారు. కేరళ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఆదుకునేందుకు సాగు రైతులందరికీ పూర్తి రుణమాఫీ చేసి, కొత్త రుణాలు మంజూరు చేసిందని, సబ్సిడీలు పెంచి, మద్దతు ధరలు కల్పిస్తూ రైతు, కౌలు రైతులకు గిట్టుబాటయ్యే విధంగా అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తోందని అన్నారు. కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా అన్ని రకాల సబ్సిడీలు అందిస్తోందన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజువారి వేతనం రూ.600 నుండి రూ.700లకు దక్కే విధంగా కృషి చేస్తోందని, కార్మికులకు కనీస వేతన నెలకు రూ.26 వేలు అమలు చేస్తోందని చెప్పారు. బలమైన సహకార వ్యవస్థను తీసుకొచ్చి అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా చేస్తోందన్నారు. కరోనా ఉధృతిని తట్టుకొని ఇతర రాష్ట్రాలకు కూడా సహాయ సహకారాలు అందించిందని గుర్తు చేశారు. ఈ అభివృద్ధిని, సంక్షేమాన్ని చూడలేని కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. కేరళకు రావాల్సిన నిధులను నిలిపివేసిందన్నారు. వయనాడ్ తుపానుతో అతలాకుతులమై భారీ నష్టం సంభవించిన వారిని కేంద్రం ఆదుకోకపోగా, ఇతరుల నుండి సహాయం అందకుండా అడ్డుకుంటోందన్నారు. కేరళ రాష్ట్రాన్ని బలహీనపడే చర్యలకు పాల్పడే విధంగా కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని కోరారు. కేంద్రానికి వత్తాసు పలుకుతున్న పార్టీలూ ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నన్నపనేని శివాజీ, ఐద్వా నాయకులు కళ్యాణి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్, ఆవాజ్ ఎస్కె.బాషా, సిఐటియు నాయకులు కె.నలినీకాంత్, కె.శ్రీనివాస్, బి.లక్ష్మణరావు, కె.ముత్యాలరావు పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ గంజాయి డాన్

# అంగూర్ బాయ్ అరెస్టు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

పది కేసుల్లో పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులకు దొరకుండతప్పించుక తిరుగుతున్న అంగూర్ బాయ్. కర్వాన్‌లో ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడిన అంగూర్ బాయ్. ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పిలువబ డుతున్న అంగూర్ బాయ్‌ని కార్వాన్ ప్రాంతంలో ఎస్ టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడుగెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసుల్లోను, మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసుల్లోను ఆసిఫ్ నగర్ , గౌరారం స్టేషన్లలో పది కేసుల్లో ముద్దయిగా ఉంది. ఈ కేసుల్లో అరెస్టు చేయడానికి ఎక్సైజ్, పోలీసులు ఎన్నిమార్లు నిఘా పెట్టిన అంగూర్ బాయ్ తప్పించుకొని తిరుగుతొంది. ఇప్పటికే 13 కేసుల్లో నిందితురాలుగా జైలుకు వెళ్లి వచ్చింది. కోర్టుల చుట్టు తిరుగుతుంది. అంగూర్ బాయ్ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పది నుంచి 15 మందిపై ఐదు నుంచి పది కేసులు ఉన్నాయి. ధూల్‌పేట్‌లో గంజాయి హూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో అరితేరిన అంగూర్ బాయ్‌ని అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా అరెస్టు చేశారు. అంగూర్ బాయ్‌ని అరెస్టు చేసిన ఎస్ టి ఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

## అక్రమ నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి ఆ తర్వాత కూల్చి వేత నోటీసులిచ్చే

# అధికారుల తీరుపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

అక్రమ నిర్మాణాలకు ముందుగా అనుమతులిచ్చి, ఆ తర్వాత కొన్నేళ్లకు కూల్చివేత నోటీసులిచ్చే అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశాలు జారీ చేస్తే కాని సరిగా విధులు నిర్వహించరని హైకోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. నష్టపరి హారం కూడా సదరు అధికారుల నుంచే వసూలు చేసేలా ఉత్తర్వులు జారీ చేయాల్సిన స్థితి వస్తుందని హెచ్చరించింది. అధికారుల ఆస్తులు జప్తు చేస్తే అప్పుడు తెలిసి వస్తుందని పేర్కొంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత సమయంలో సర్కార్ పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని, అధికారుల తప్పులకు ప్రజాధనం వెచ్చించడం సరికాదని అభిప్రాయపడింది. నిర్మాణం అక్రమమైనప్పుడు ఆ నిర్మాణం చేపట్టడానికి ఎలా అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించింది. అవకతవకలకు పాల్పడి అనుమ తులిచ్చి.. నిర్మాణం పూర్తయిన తర్వాత చెరువులు, బఫర్ జోన్, ఎఫ్టీఎల్ అంటూ కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడింది.

# మంత్రి కొల్లు రవీంద్రకు ప్రముఖుల పరామర్శ



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్**

రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సోదరుడు కొల్లు వెంకట రమణ మృతితో మంత్రి రవీంద్రను పరామర్శించేందుకు ప్రముఖులు తరలి వస్తున్నారు. బుధవారం రాత్రి మంత్రి రవీంద్ర సోదరులు వెంకట రమణ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి రవీంద్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఉమ్మడి కృష్ణాజిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, కూటమి ముఖ్య నేతలంతా మంత్రి రవీంద్రను పరా మర్శించి సానుభూతి తెలియజేశారు. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఉపసభాపతి, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, వెనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావ్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), మచిలీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ తదితర ప్రముఖులు మంత్రి రవీంద్రని కలిసి పరామర్శించిన వారిలో ఉన్నారు.

- ఇండియన్ బ్లాక్‌బస్టర్ 'పుష్ప-2'
- ఐకాన్ స్టార్ నట విశ్వరూపం

సినీ వాయిస్ CINEMA


## ఆరు రోజుల్లో రూ.1000 కోట్లు సాధించిన
# తొలి భారతీయ చిత్రం




**బ్రిలియంట్ అండ్ జీనియస్ డైరెక్టర్ సుకుమార్ అత్యద్భుతమైన టేకింగ్.. మెస్మరైజింగ్ కథ కథనాలు వెరసి..'పుష్ప-2 ది రూల్' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి, సరికొత్త రికార్డుల మోత.. ఇండియన్ సినీ చరిత్రలో పుష్ప-2 సరికొత్త అధ్యాయం.**

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల పుష్ప-2 ది రూల్.. చిత్రం ఇండియన్ బాక్సాఫీస్‌పై సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సినిమాను నిర్మించింది. విడుదలకు ముందే ప్రీ రిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్ ఎస్ నుంచే సన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపానికి, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫిదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే మొదటి రోజు, రెండవ రోజు, మూడవ రోజు.. నాలుగవ రోజు.. ఐదవ రోజు.. ఆరవ రోజు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన ఈ చిత్రం తాజాగా ఆరు రోజుల్లో రూ.1002 కోట్లు వసూలు. ఇండియన్ సినిమా చరిత్రలోనే అత్యంత వేగవంతగా రూ. 1000 కోట్లు కలెక్ట్ చేసిన తొలి చిత్రంగా సరికొత్త రికార్డును నెలకొల్పింది. కేవలం ఆరు రోజుల్లోనే రూ.1002 కోట్లు వసూలు చేసిన తొలి భారతీయ చిత్రంగా 'పుష్ప-2' ది రూల్ బాక్సాఫీస్‌పై సరికొత్త అధ్యాయాన్ని క్రియేట్ చేసింది. ప్రతి భాషలో సునామీలా దూసుకపోతున్న పుష్ప-2 ముఖ్యంగా బాలీవుడ్‌లో తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బాలీవుడ్‌లో హిందీలో ఆరు రోజులకు రూ. 375 కోట్లు కలెక్ట్ చేసి, ఇప్పటి వరకు ఇంత త్వరగా అంటే కేవలం ఆరు రోజుల్లోనే రూ.375 కోట్లు కలెక్ట్ చేసిన తొలి హిందీ చిత్రంగా నిలిచింది. దీంతో పాటు పలు రికార్డులు కూడా పుష్పరాజ్ కైవసం చేసుకున్నారు. ఒక రికార్డు ప్రకటించే లోపే మరో కొత్త రికార్డును పుష్ప-2 సాధిస్తుండటం యావత్ భారతీయ సినీ పరిశ్రమను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తోంది. రష్మిక మందన్నా నాయికగా నటించిన ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ అద్భుతమైన బాణీలను అందించాడు. కూబా ఫోటోగ్రఫీ సినిమాకు వన్నెతెచ్చింది. ఈ చిత్రం సాధించిన, సాధిస్తున్న వసూళ్లతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఇండియా నెంబర్ వన్ హీరోగా అందరూ కొనియాడుతున్నారు. దర్శకుడు సుకుమార్ కూడా భారతదేశం గర్వించదగ్గ దర్శకుడిగా టాప్ పొజిషన్‌లో ఉన్నాడు.

## ఇంటర్నెట్‌ని షేక్ చేస్తున్న కోమల్ ఝా



కోమల్ ఝా భారతదేశానికి చెందిన నటి. ఆమె జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీ నుండి వచ్చింది. ఆమె ప్రధాన పని దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ. ఆమె చాలా సినిమాల్లో కనిపించింది. ఆమె చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఒకటి చిన్న సినిమా. ఈ తెలుగు సినిమా చాలా మంది ప్రేక్షకుల నుండి ప్రశంసలు అందుకుంది. కోమల్ పలు సినిమాల్లో నటించారు. ఆమె మలయాళం, తెలుగు మరియు కన్నడ వంటి వివిధ భాషలలో పని చేసింది. 24 గంటలు, రామాచారి, నిమ్మే హులి, ఎదురులేని అలెగ్జాండర్, చిన్న సినిమా, మరియు ప్రియత మా నీవచట కుశలమా ఆమె చిత్రాలలో కొన్ని. ఈ చిత్రాలలో ఆమె నటన సానుకూలంగా గుర్తించబడింది. కోమల్ నటిగానే కాకుండా సోషల్ మీడియాలో కూడా బలమైన ఉనికిని కలిగి ఉంది. తాజాగా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ స్టైలిష్ ఫోటో షేర్ చేసింది. ఈ చిత్రంలో ఆమె దుస్తులు అందరి దృష్టిని ఆకర్షించాయి. ఆమె తన బొమ్మను హైలైట్ చేసే నల్లటి దుస్తులు ధరించింది. ఆమె పోజు, డ్రెస్‌ల మేళవింపు చిత్రం ప్రత్యేకతను సంతరించుకుంది. ఆమె సన్ గ్లాసెస్ తో తన రూపాన్ని తీర్చిదిద్దుకుంది. ఆమె ఇటీవలి దుస్తులు ఆన్‌లైన్‌లో చర్చలకు దారితీశాయి. చాలా మంది అభిమానులు ఆమె ఫ్యాషన్ ఎంపికలను అభినందిస్తున్నారు.

## కిరణ్ అబ్బవరం.. వ్వాటే లుక్

'క' మూవీతో కెరియర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌ని యంగ్ హీరో కిరణ్ అబ్బవరం సొంతం చేసుకున్నాడు. ఈ సినిమా ఏకంగా 50 కోట్లకి పైగా కలెక్షన్స్‌ని అందుకుంది. ఒక చిన్న హీరో సినిమాకి ఈ స్థాయిలో వసూళ్లు అంటే కచ్చితంగా రికార్డ్ అని చెప్పాలి. 'క' మూవీ తర్వాత కిరణ్ అబ్బవరం ఇమేజ్ కూడా పెరిగింది. అంతకు ముందు వరుస ఫెయిల్యూర్స్ తో వచ్చిన డ్యామేజ్ మొత్తాన్ని ఈ చిత్రం క్లియర్ చేసేసింది. ఆయన కంప్లీట్ చేసిన దిల్ రుబా అనే మూవీ రిలీజ్‌కి సిద్ధంగా ఉంది. ఇదిలా ఉంటే తాజాగా కిరణ్ అబ్బవరం కొత్త సినిమాకి సంబందించిన కీలక ప్రకటన వచ్చింది. 'కెఎ 10' వర్కింగ్ టైటిల్‌తో మొదలైన ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్‌లో



ఉందంట. ఈ మూవీ కోసం కిరణ్ అబ్బవరం తన లుక్ మార్చేశాడు. కంప్లీట్‌గా స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తున్నాడు. ఆ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ట్రిమ్ హెయిర్ కట్‌తో కళ్లద్దాలు పెట్టుకున్న కిరణ్ అబ్బవరం లుక్ కొత్తగా ఉందనే మాట వినిపిస్తోంది.

## ఘనంగా ఆంధ్రా భద్రాద్రి రూపకర్త
## చాట్ల పుష్పారెడ్డి జన్మదిన వేడుకలు



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రా భద్రాద్రి శ్రీరామ సేవక్ కమిటీ ఆధ్వర్యంలో సేవాతత్పరుడు చాట్ల పుష్పారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి దివ్య క్షేత్రం వద్ద పుష్పారెడ్డితో శ్రీరామ సేవక్ కమిటీ సభ్యులు కేక్ కట్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కాకినాడ వాస్తవ్యుడైన పుష్పారెడ్డి శ్రీరామ నామ క్షేత్ర నిర్మాణంలో కీలక పాత్ర వహించడమే కాకుండా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి నిర్మాణానికి తొలుత శ్రీకారం చుట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీరామసేవక్ సభ్యులు తేజో మూర్తుల సుబ్రహ్మణ్య శర్మ, గోగుల వెంకటేశ్వర రావు, పత్రి రమణ, రెడ్నం రాజా, కాలపురెడ్డి శ్రీను, వెలుగురి హరేరామ్, మదినే నూకరాజు,నేతి శ్రీనివాసరావు, గానాల గంగాధర్, వనపర్తి గణేష్, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## మెర్నిపాడులో రెవెన్యూ సదస్సు

**రైతు సమస్యల పరిష్కారంకై ప్రభుత్వం బాసట**



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మండపేట తహసిల్దార్ తేజేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. మండపేట మండలం మెర్నిపాడులో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మండపేట తహశీల్దార్ పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో భూ సంబంధిత అంశాలు పై రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం సదస్సును ఉపయోగించుకోవాలన్నారు. ఆయా సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారి పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ ఓ.రామకృష్ణ మండపేట మండలం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.వి.వి.ఎస్. కామేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.వాసంతి, మండల సర్వేయర్ సి.హెచ్.సుజాత, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు, డిజిటల్ అసిస్టెంట్ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గంలో
# డొక్కా సీతమ్మ ఆసరా పథకం

**- నిత్యావసర సరుకులు పంచడంలో రాజి పడని జనసేన పోలిశెట్టి - ఆదేశాలు అమలు చెయ్యడంలో గుబ్బల శ్రీను కృషి పట్టుదల భేష్**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ పోలిశెట్టి లక్ష్మీ సుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ఫౌండేషన్ ద్వారా,పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ ఆసరా పథకం ద్వారా గురువారం అనగా 12వ తేదీన రామచంద్రపురం నియోజకవర్గంలో కె.గంగవరం మండలంలో గాడా అన్నవరం, యర్రపోతావరం గ్రామం యలమంచిలి శ్రీనుబాబు,దరువుపేటకు చెందిన వినకోటి. సత్యనారాయణ, పేకేరు గ్రామం బొంతు సత్యనారాయణ, వ్రతపూడి గ్రామం అల్లాడి నవీన్ కుమార్, దంగేరు కాజులూరు మండలంలో దండంగి. సుజన్ కుమార్, కాజులూరు చెందిన రావాడ.నాగ లోవరాజు,తిప్పరాజుపాలెంలో లంక.కేశవ కుమార స్వామి, మతుకుమిల్లి గ్రామం మొకన. రామలక్ష్మి, రామచంద్రపురం మండలంలో కోసీ పెద వీర్రాజు,వెలంపాలెంలో బత్తుల.శారద,భీమక్రోసుపాలెం గ్రామం డెక్కా సత్తిరాజు, తాటిపల్లి గ్రామం తాతపూడి నాగాయమ్మ, రామచంద్రపురం పట్టణంలో మునపాక నాగేంద్ర, వైయస్ఆర్ నగర్ చెందిన తాతపూడి కటాక్షం మరణించిన వాళ్ల కుటుంబ



సభ్యులను ట్రస్ట్ ఛైర్మెన్ పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాలు మేరకు ఈ రోజు జనసేన పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ నియోజకవర్గం ట్రస్ట్ కోఆర్డినేటర్ గుబ్బల శ్రీనివాస్,కె.గంగవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు చిర్రా రాజకుమార్,పోలిశెట్టి పెదబాబు, భారత్ జనసేన పరామర్శించి వారికి ట్రస్ట్ ద్వారా నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చలో అమలాపురం...
# విజయవంతం చేయండి...

**ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపు**

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ఈ నెల 13న వైసిపి ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విజ్ఞప్తి చేశారు.ఈ నెల 13 శుక్రవారం ఉదయం 10 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.



మండపేట నియోజక వర్గ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తరలి రావాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగా చేస్తున్న కూటమి సర్కార్ పై నిరసన గళం వినిపిస్తామని పేర్కొన్నారు.అమలాపురం కలెక్టర్ కార్యాలయానికి రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. తక్షణమే రైతుకు పెట్టుబడి సాయం ఏడాదికి రూ 20,000 ఇవ్వాలన్నారు. సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధాన్యానికి కనీసం మద్దతు ధర ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. దళారీ వ్యవస్థను తొలగించాలన్నారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. తేమ లెక్కలతో రైతులను ఇబ్బంది పెట్టడం మానుకోవాలని సూచించారు. ఉచిత పంటల బీమా పునరుద్ధరించాలన్నారు. రైతుపై అదనపు భారం మోపే చర్యలను మానుకోవాలని హితవు పలికారు.

## జీవన సాఫల్యానికి
# క్రియా యోగ సాధనే మార్గం..

**ఒక యోగి ఆత్మ కథ రచయిత శ్రీశ్రీశ్రీ పరమహంస యోగానంద**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల డిసెంబర్ 14వ తేదీన కాకినాడలో సరస్వతీ గాన సభ (సూర్య కళామందిరం) లో యోగదా సత్సంగ సమితి, రాంచీ వారిచే నిర్వహించబడు ఆధ్యాత్మిక కార్యక్రమంలో యోగదా సత్సంగ సొసైటీ ఆఫ్ ఇండియా, ఉపాధ్యక్షులు శ్రీ స్వామి స్మరణానంద గిరి వారిచే - ఆనందమైన సాఫల్యవంతమైన జీవనం కోసం క్రియా యోగ సాధన - అనే అంశంపై ప్రేరణాత్మకమైన అనుగ్రహ భాషణం ఇవ్వబడుతుంది. శనివారం సాయంత్రం 6:30 గంటల నుండి 7:30 వరకు శ్రీ స్వామీజీ అనుగ్రహ భాషణం తర్వాత ఆసక్తి కలిగిన సాధకులు పాఠాల విద్యార్థులుగా దరఖాస్తు చేసుకొనే సదవకాశం పొందవచ్చు. yssi.org/freeAY అనే లింకు ద్వారా ఒక యోగి ఆత్మ కథ అనే ఉచిత e-పుస్తకాన్ని పొందవచ్చునని యోగదా సత్సంగ సమితి వారు తెలియజేస్తున్నారు. క్రియా యోగ ధ్యానం మీద ప్రేరణాత్మక అనుగ్రహ భాషణాన్నిశ్రీ స్వామి స్మరణానంద గారి ద్వారా తెలుగులో విని క్రియాయోగ ధ్యాన విధానాన్నిఅభ్యసించి జీవితాన్ని సఫలం చేసుకోవాల్సిందిగా సొసైటీ వారు ప్రజలను కోరుతున్నారు.

## గొర్రిపూడిలో హిజ్రా క్రిస్మస్ వేడుకలు

**ఘనంగా నిర్వహించిన రెవరెండ్ జి.జాన్ ప్రసాద్**

**కరప, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ కరప మండలం గొర్రిపూడి గ్రామంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా జీసస్ ప్రేయర్ టవర్ చర్చ్



ఆధ్వర్యంలో హిజ్రా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చర్చి అధ్యక్షులు రెవరెండ్ జి. జాన్ ప్రసాద్ నేతృత్వం వహించారు. ముఖ్య అతిథులుగా నపుంసకుల భారతదేశపు మొట్టమొదటి ఇవాంజలిస్ట్ డాక్టర్ కె. అంజలి, డాక్టర్ రుతో జాన్ పాల్ హాజరయ్యారు. కాకినాడ పరిసర ప్రాంతాల నుంచి సుమారు 300 మంది హిజ్రాలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు కటకంశెట్టి ప్రభాకర్ (బాబి), పెంకే శ్రీనివాస్ బాబా, యంగ్ మైండ్ వ్యవస్థాపకులు వాకాడ వెంకటరమణ (చిన్న మాస్టర్), పాస్టర్ బ్రానహ్ కుమార్, బ్రదర్ ఏనోష్ కుమార్, మాజీ ఎంపీపీ గుల్లపల్లి శ్రీనివాసరావు, కరప టిడిపి మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, మట్ట ప్రకాష్ గౌడ్, కౌజు నెహ్రూ, జనసేన మహిళా నాయకురాలు బట్టు లీల తదితరులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com